## బొగ్గు అవినీతి కప్పిపుచ్చుకోవడానికే విచారణలు

**ఎంపిటిసిల రాష్ట్ర నాయకుడు దేవి రవీందర్**

**కొండపాక, జనవరి 23, ప్రభాతవార్త:**

మాజీ మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావులను ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు ఇస్తూ విచారణకు పిలుస్తూ చేయని తప్పులకు ప్రజలల్లో చులకన చేయాలని చూస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి కుట్రలు సాగవని ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, సర్పంచుల ఫోరం జెఎసి అధ్యక్షుడు సురవి యాదయ్య అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ గతంలో ఫోన్ ట్యాపింగ్ కేసు హైకోర్టు, సుప్రీంకోర్టు కొట్టివేసినా, అధికారం చేతిలో ఉందని అక్రమకేసులతో అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. సిఎం రేవంత్‌రెడ్డి తన బావమరిది బొగ్గుకేసులో చేస్తున్న అవినీతిని తెరపైకి తెచ్చినందుకు దానిని కప్పిపుచ్చుకోవడానికే ఫోన్ ట్యాపింగ్ విచారణ తప్ప, ఇంకేమీ కాదన్నారు. సిఎం అనవసరమైన కేసులుపెట్టడం మానుకొని పాలనపై దృష్టిపెట్టాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం నాయకులు, మాజీ ఎంపిటిసిల సంఘం నాయకులు పాల్గొన్నారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
# వార్త

## నేడు కోర్పోలులో ఇసుక వేలం

**చౌటకూరు, జనవరి 23, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కోర్పోలు గ్రామంలో ఈ నెల 24న ఇసుక వేలం పాట నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ నామాల కిష్టయ్య తెలిపారు. ఇరవై రోజుల క్రితం మంజీరా నది నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుకను పట్టుకుని సీజ్ చేసినట్లు తహసీల్దార్ గుర్తు చేశారు. వేలం పాటలో పాల్గొనే అభ్యర్థులు ఉదయం 10.30 గంటల వరకు హాజరై వేలం పాటలో పాల్గొనాలని సూచించారు. వేలం పాటల పాల్గొనేవారు ముందుగా 5వేల రూపాయలను తహసీల్దార్ పేరిట జమ చేయాల్సి ఉంటుందన్నారు. వేలంలో ఇసుకను దక్కించుకున్న అభ్యర్థులు రుసుమును డిడి రూపంలో అదే రోజు చెల్లించాల్సి ఉంటుందని తహసీల్దార్ నామాల కిష్టయ్య వివరించారు.

## సమ్మక్క జాతరకు రావాలని కేంద్ర మంత్రికి ఆహ్వానం



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి సంజయ్‌కి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

**కోహెడ, జనవరి 23, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తంగళ్లపల్లి గ్రామంలో ఈనెల 28 నుంచి 31 వరకు జరిగే సమ్మక్క, సారలమ్మ జాతరకు రావాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు శనివారం కరీంనగర్‌లోని ఆయన కార్యాయలంలో జాతర కమిటీ ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో జాతరకమిటీ గౌరవాధ్యక్షులు పాము సత్తయ్య, సలహాదారు బండిపల్లి నారాయణ గౌడ్, బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు జోగు చంద్రమౌళి, కోశాధికారి పాము బాలయ్య, సభ్యులు పరివేద కొమురయ్య తదితరులు ఉన్నారు.

## పోటీ ప్రపంచంలో సృజనాత్మకత అవసరం

**-రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ**



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

**రామచంద్రాపురం, జనవరి 23, ప్రభాతవార్త:**

పోటీ ప్రపంచంలో రాణించేందుకు భాషాప్రావీణ్యం, స్కిల్ డెవలప్‌మెంట్, సృజనాత్మకత అవసరమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ అన్నారు. మండల పరిధిలోని కొల్లూరులో కొనసాగుతున్న సైన్స్ ఫెయిర్ ముగింపు వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఎంతో ఆసక్తిగా తిలకించారు. అద్భుత ఆవిష్కరణలు చేసిన విద్యార్థులకు మంత్రి నగదు బహుమతులు, షీల్డులు, ప్రశంసాపత్రాలు అందచేశారు. కార్యక్రమంలో మెదక్ ఎంపి రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య, చిన్నమైల్ అంజిరెడ్డి, స్కూల్ ఎడ్యూకేషన్ కమిషనర్ నవీన్ నికోలస్, ఎస్సిఆర్టి డైరెక్టర్ రమేష్, అదనపు కలెక్టర్ పాండు, గాడియం స్కూల్ సిఈఓ రామకృష్ణరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**హుస్నాబాద్ రూరల్, జనవరి 23, ప్రభాతవార:**

హుస్నాబాద్ మండలంలోని పందిళ్ల గ్రామానికి చెందిన బొమ్మగాని కనుకయ్య గురువారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించారు. రాత్రి జరిగిన ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన ఆయనను స్థానికులు 108 వాహణంలో హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే తీవ్రగాయాలైన కనుకయ్య చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. అనంతరం పోస్టుమార్టం నిర్వహించిన శవాన్ని బంధువులకు అప్పగించారు. సమాచారం అందుకున్న ఎస్సై లక్ష్మారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. శుక్రవారం ఉదయమే ప్రమాదానికిగల కారణాలను తెలుసుకునేందుకు ఘటనా స్థలానికి వెళ్లి విశ్లేషించారు. అయితే జాతీయ రహదారి అధికారులు, కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పనుల్లో ఎలాంటి ప్రమాద సూచికలు ఏర్పాటుచేయక నిర్లక్ష్యం వహించడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్థులు చెబుతున్నారు.



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

## విద్యుత్ షాక్‌కు గురై బాలుడికి తీవ్రగాయాలు

**హుస్నాబాద్ టౌన్, జనవరి 23, ప్రభాతవార్త**

హుస్నాబాద్ పట్టణంలోని మేడిబావి వీధిలో శుక్రవారం సాయంత్రం ప్రవీణ్ (12) అనే బాలుడు విద్యుత్ షాక్‌కు గురై గాయాల పాలయ్యాడు. ఇంటిపైన ఉన్నటువంటి విద్యుత్ వైర్లకు చిక్కుకొని ఉన్న గాలిపటాన్ని తీస్తుండగా విద్యుత్ షాక్‌కు గురైనట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదానికి గురైన బాలుడిని హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. ఇంటిపైన ఉన్నటువంటి విద్యుత్ వైర్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని స్థానికులు చెబుతున్నారు.

## చెత్త నిల్వ పెంటకుప్పలో చెలరేగిన మంటలు

**-స్పందించిన అగ్నిమాపకం-తప్పిన ప్రమాదం**



పెంటకుప్పలో చెలరేగిన మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

**కంది, జనవరి 23, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన కందిలోని బెంగుళూరు జాతీయ రహదారి డబుల్ బెడ్‌రూం సమీపంలోని బాలుర వసతి గృహాల ఎదుట చెత్త నిల్వగా ఉన్న పెంటలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. పెంటకుప్పల్లో మంటలు చెలరేగడంతో ఆ ప్రాంతంలో కలకలం నెలకొంది. విషయాన్ని తెలుసుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది హుటాహుటిన సంఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడంలో సఫలీకృతులయ్యారు. మంటలను సకాలంలో ఆర్పడంతో ప్రాణ, ఆస్తి నష్టం చోటుచేసుకోకపోవడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. చెత్తను నిర్లక్ష్యంగా డంప్ చేయడంతో ప్రమాదం చోటుచేసుకుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు చోటుచేసుకోకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు అధికారులను కోరారు.

# ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు: కలెక్టర్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ పి.ప్రావీణ్య



జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యతో సమావేశమైన శ్రీలంక ప్రతినిధి బృందం

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 23, ప్రభాతవార్త:**

జిల్లాలోని సంగారెడ్డి, సదాశివపేట, కోహీర్, జహీరాబాద్, నారాయణఖేడ్, అందోలు-జోగిపేట, ఇస్నాపూర్, ఇంద్రేశం, జిన్నారం, గడ్డపోతారం, గుమ్మడిదల మున్సిపాలిటీల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో విడుదలకానున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీకుముదిని శుక్రవారం సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అన్ని విధాలుగా సన్నద్ధంగా ఉన్నామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలోని 11 మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 541పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వివరాలను ఇప్పటికే టీ-పోల్‌లో నమోదుచేయడం జరిగిందని, వచ్చిన అభ్యంతరాలను నిశితంగా పరిశీలించి పరిష్కరించినట్లు చెప్పారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమిస్తూ వారికి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర ఎన్నికలసామగ్రి అందుబాటులో ఉందని, షెడ్యూల్ విడుదలైన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలయ్యేలా నిఘా ఉంచేందుకు ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి బృందాలను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీకుముదిని మాట్లాడుతూ, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా ఎన్నికలను సాఫీగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు ముందస్తుగా అన్నిచర్యలు తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుండి మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**సంగారెడ్డి కలెక్టరేట్‌ను సందర్శించిన శ్రీలంక ప్రతినిధుల బృందం...**

రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, స్థానిక పరిపాలనావిధానాలపై అధ్యయనం చేసేందుకు శ్రీలంకలోని సిలోన్ వర్కర్ కాంగ్రెస్‌కు చెందిన సభ్యులు, సంగారెడ్డిజిల్లా కలెక్టరేట్‌ను శుక్రవారం సందర్శించారు. భారతప్రభుత్వ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న 10రోజుల అంతర్జాతీయ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఈపర్యటన జరిగింది. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య శ్రీలంక ప్రతినిధుల బృందాన్ని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈశిక్షణా కార్యక్రమంలో నువారా ఎలియా డిప్యూటీ మేయర్‌తో పాటు శ్రీలంకకు చెందిన 20 మంది ఎన్నికైన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. స్థానిక పరిపాలనలో సంస్థాగత సామర్థ్యాల బలోపేతం, ఉత్తమపాలన విధానాలపై అవగాహన కల్పించడం, అలాగే భారత్-శ్రీలంక దేశాల మధ్య పరస్పర అనుభవాలమార్పిడి ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. అధ్యయనకార్యక్రమంలోభాగంగా అంతకుముందు శ్రీలంక ప్రతినిధులు సంగారెడ్డి జిల్లాలోని ఫల పరిశోధనా కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ ఆధునిక వ్యవసాయ పరిశోధనలు, సాగు పద్ధతులు, రైతుల ఆదాయం పెంపు కోసం చేపడుతున్న చర్యలపై ఫలపరిశోధనకేంద్రం శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌తో సమావేశమయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్థానిక పరిపాలనవ్యవస్థ ప్రజల జీవితాల్లో నేరుగా మార్పు తీసుకువచ్చే శక్తివంతమైన సాధనమని అన్నారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థలో వికేంద్రీకృత ప్రణాళికల అమలు, సామాజికసేవల సమర్థవంతమైన పంపిణీలో ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీలంక ప్రతినిధుల బృందంతోపాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం ఇచ్చిన గొప్ప ఆయుధం ఓటుహక్కు

**-జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారిణి కె.హైమావతి**



ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

భారత రాజ్యాంగం దేశ పౌరులందరికీ ఇచ్చిన గొప్ప ఆయుధం ఓటు హక్కు అని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారిణి కె.హైమావతి అన్నారు. ఈ నెల 25న జాతీయ ఓటరుదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని వివిధశాఖల జిల్లా అధికారులు, సిబ్బందితో ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావం కాకుండా ప్రతి ఎన్నికల్లో ఓటువేస్తామని ఓటర్లచేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, 2011 నుంచి ప్రతియేటా జనవరి 25ను జాతీయ ఓటరు దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యతను ఇతరులకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్వో నాగరాజమ్మ, కలెక్టరేట్ ఎఓ రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

**గణతంత్ర వేడుకలను వైభవంగా నిర్వహించాలి: కలెక్టర్ హైమావతి...**

గణతంత్ర వేడుకలను వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సిపి సాధనరష్మీపెరుమాళ్‌తో కలిసి ఈనెల 26న గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సమీక్షించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలను పండగ వాతావరణంలో ఘనంగా నిర్వహించడానికి వివిధశాఖలకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. 15శాఖల స్టాళ్లను ఎవరికీ ఇబ్బంది కలగకుండా ఏర్పాటుచేయాలన్నారు. అనంతరం పోలీసు పెరేడ్‌గ్రౌండ్‌ను కమిషనర్‌తో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ కమిషనర్...**

**గజ్వేల్, జనవరి 23, ప్రభాతవార్త:**

సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సమీక్షాసమావేశంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకటగోపాల్ పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్‌గా నూతనంగా వచ్చిన వెంకటగోపాల్ సమీక్షాసమావేశం అనంతరం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగాకలిశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ కె.హైమావతి మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల నిర్వహణ, అవసరమైన ఏర్పాట్లు, అధికారుల సమన్వయం, పారిశుధ్య నిర్వహణ, ప్రజలకు అందిస్తున్న మౌలిక సదుపాయాలు తదితర అంశాలపై చర్చించారు. రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై పలు సూచనలు చేశారు.




కలెక్టర్‌తో మున్సిపల్ కమిషనర్ వెంకటగోపాల్

# హుస్నాబాద్ కమలంలో ముసలం...!

**-పార్టీపెద్దల సమక్షంలోనే రెండువర్గాల బాహాబాహీ**

**-మున్సిపల్ సమావేశాన్ని బాయ్‌కాట్ చేసిన బిజెపి పట్టణశాఖ**

**హుస్నాబాద్ రూరల్, జనవరి 23, ప్రభాతవార్త:**

హుస్నాబాద్ కమలంలో ముసలం పుట్టింది. కొద్ది నెలలుగా బిజెపిలో నాయకులు లోలోపల గ్రూప్ రాజకీయాలతో రగిలిన మంట శుక్రవారం బహిర్గతమైంది. రానున్న మున్సిపాలిటీ ఎన్నికలలో హుస్నాబాద్ గడ్డపై తమ పార్టీ జెండాను ఎగరవేయాలని పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఆ పార్టీకి చెందిన జిల్లా ఎన్నికల ఇంచార్జ్ కూరపాటి విజయకుమార్ పట్టణంలోని వివిఎల్ గార్డెన్లో హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈసమావేశాన్ని తమకు తెలియకుండా ఎలా ఏర్పాటుచేస్తారని అదేపార్టీకి చెందిన పట్టణశాఖ అధ్యక్షులు బత్తుల శంకర్‌బాబు వర్గం వచ్చిన నాయకులను నిలదీశారు. దీంతో మాటామాటా పెరిగి ఒకరినొకరు కొట్టుకునే వరకు వచ్చిందని ఆపార్టీశ్రేణులు చెబుతున్నాయి. ఈవిషయంలో పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తుల శంకర్‌బాబును ప్రభాత వార్త వివరణ కోరగా తమపార్టీకిచెందిన కొంతమంది అగ్రకుల నాయకులు తాను బలహీనవర్గానికి చెందినవాడిని కావడంతో తనను జీర్ణించుకోలేకపోతున్నారని ఆరోపించారు. ఇంతకంటే ముందుగా తాను పట్టణ అధ్యక్షునిగా ఉన్న సమయంలో బలహీనవర్గాలకు చెందినవాడనే అక్కసుతోనే తనపదవిని అగ్రవర్గ నాయకులు తొలగించాలని అదిష్ఠానంపై ఒత్తిడి తెచ్చారని, అందువల్లనే గతంలో తన పట్టణ అధ్యక్షపదవి పోయిందని, తనపదవి పోవడంతోనే పట్టణంలో పార్టీ బలంతగ్గిందని తెలుసుకున్న జిల్లానాయకత్వం తిరిగి తనకే పట్టణ అధ్యక్షపగ్గాలు అప్పగించారన్నారు. ఇది జీర్ణించుకోలేనివారే పార్టీని భ్రష్టుపట్టిస్తున్నారన్నారు. వారితీరు నచ్చకనే శుక్రవారం జరిగిన మున్సిపల్ సమావేశాన్ని బాయ్‌కాట్ చేసినట్లు చెప్పారు. ఈవిషయంలో పార్టీపెద్దలు ఆలోచన చేయకుంటే మున్సిపల్ ఎన్నికల్లో దీనిప్రభావం పడుతుందని చెప్పకనే చెప్పారు.

**మున్సిపల్ ఎన్నికలకు ఇద్దరు ఇంచార్జీలా...!?**

రాష్ట్రవ్యాప్తంగా జరగబోయే మున్సిపల్ ఎన్నికలను ప్రధాన పార్టీలు అన్నీ ఎలాగైనా సరే హుస్నాబాద్ గడ్డపై తమ పార్టీ జెండాను ఎగరవేయాలనిచూస్తుంటే బిజెపినాయకులు మాత్రం ఎవరికివారే యమునాతీరే అన్న చందంగా నడుచుకుంటున్నారని ఆపార్టీ నుండి కౌన్సిలర్ టికెట్ల కోసం ఆశపడే అభ్యర్థులు బాహటంగానే అనుకుంటున్నారు. ఎన్నికలపరంగా హుస్నాబాద్‌లో రెండువర్గాలుగా కొనసాగుతున్న జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిల వర్గాలు నువ్వెంతంటే నువ్వెంత అనే విధంగా వ్యవహరించుకుంటున్నారని, సిద్దిపేట జిల్లాపరిధిలో ఉన్న హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికలకు పార్టీ ఒక్క ఎన్నికల ఇంచార్జిని నియమించాల్సి ఉండగా ఇందులో సిద్దిపేటజిల్లా నుండి ఆ ఎన్నికల ఇంచార్జిలుగా జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డిని పార్టీ జిల్లా అధ్యక్షులు నియమిస్తే, కరీంనగర్ పాతజిల్లాలో హుస్నాబాద్ కొనసాగిందని అంటూ కరీంనగర్ పార్టీనాయకులు కూడా చిగురుమామిడి మండలానికి చెందిన పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డిలను నియమించినట్లు తెలిసింది. వచ్చే ఎన్నికల్లో బిజెపి నుండి పోటీచేయాలనుకునే అభ్యర్థులు ఎవరివద్దకు వెళ్లాలో తేల్చుకోలేక తలలు పట్టుకుంటున్నామని తమగోడును వెళ్లబోసుకుంటున్నారు.

## ఆదర్శనగర్‌లో చైన్ స్నాచింగ్

**-3 తులాల బంగారు గొలుసు అపహరణ**

**జహీరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:**

కంప్యూటర్ తరగతులను ముగించుకుని ఇంటికి వెళుతున్న మహిళ మెడలో నుంచి బంగారు గొలుసును తస్కరించిన సంఘటన గురువారం రాత్రి పట్టణంలోని ఆదర్శనగర్‌లో చోటు చేసుకుంది. ఎస్ఐ వినయ్‌కుమార్ కథనం ప్రకారం.. పట్టణానికి చెందిన సౌజన్య రాత్రికి ఇంటికి వెళుతుండగా దుండగులు బైక్‌పై వచ్చి ఒకరు బైక్‌పై ఉండగా మరొకరు కిందకు దిగి మహిళ వెనుక నుంచి మహిళ మెడలోని 3 తులాల చైన్‌ను లాగేసే క్రమంలో మహిళ కింద పడిపోయినా దుండగుడు అదేమీ పట్టించుకోకుండా గొలుసు తెగిపోయే వరకు లాగి గొలుసుకుని తస్కరించి వెళ్లిపోయాడన్నారు. చైన్ స్నాచింగ్ అటుగా ఉన్న లక్ష్మీ మధు ఇంటి ముందు గల సిసి కెమెరాలో నమోదయింది.

మహిళ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి సిసి పుటేజిని పరిశీలిస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## రోడ్డుభద్రత అవగాహన సదస్సులో ఎమ్మెల్యే, అదనపు ఎస్పీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, జనవరి 23, ప్రభాతవార్త:**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని మా ఫంక్షన్ సంగారెడ్డి జిల్లా పోలీసులు నారాయణఖేడ్ పట్టణంలో నిర్వహించిన రోడ్డుసేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాంకు ముఖ్యఅతిథిగా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రఘునందన్‌రావు, నారాయణఖేడ్ సబ్‌కలెక్టర్ ఉమాహారతిలు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డుప్రమాదాలు ప్రజలప్రాణాలకు ముప్పుగామారాయని, హెల్మెట్ ధరించడం సీట్ బెల్ట్ వాడటం ఓవర్ స్పీడ్ నివారించడం, మొబైల్ ఫోన్ ఉపయోగం ఆపడం వంటి సాధారణనియమాలు పాటిస్తే జీవితాలు కాపాడుకోవచ్చు అన్నారు. యువత తల్లిదండ్రులు కూడా వారిపిల్లలకు అవగాహన కలిగించాలని ఎమ్మెల్యే యువత తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో వారితోపాటు నారాయణఖేడ్ డిఎస్పీ వెంకటరెడ్డి, కంగ్టి సిఐ వెంకటరెడ్డి, నారాయణఖేడ్ సిఐ శ్రీనివాస్‌రెడ్డి, నారాయణఖేల్ ఎమ్మార్వో, వివిధ ఉన్నతాధికారులు, నియోజక వర్గంలోని పోలీస్ యంత్రాంగం, విద్యార్థినీవిద్యార్థులు, ప్రజలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇల్లు భూమి పూజలో ఎమ్మెల్యే...

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని మబ్బుల్, అంజమ్మ, శంకరమ్మల ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమంలో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, తాహిర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పండరిరెడ్డి, రామకృష్ణ, మాజీ ఎంపిటిసిలు, షారుఖాన్, చిలపల్లి గోపాల్‌రెడ్డి, వహీద్, స్థానిక పట్టణ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వాధికారులు, హౌసింగ్ అధికారులు పట్టణ పెద్దలు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మేడారంలో నిజాంపేట్ ప్రజాప్రతినిధుల పూజలు



మేడారం జాతరలో పాల్గొన్న నాయకులు

**నిజాంపేట్, జనవరి 23, ప్రభాతవార్త**

మేడారం జాతరలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ (ఎన్ఎంసి) పరిధిలోని పలువురు కీలక నేతలు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రాభివృద్ధి, నియోజకవర్గ ప్రజల క్షేమం కోరుతూ వారు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, కోలన్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ (ఎన్ఎంసి) బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగారాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, ఆవుల జగన్ యాదవ్, రమేష్ యాదవ్, నాచారం మురళి యాదవ్, నాయకులు నాగరాజు యాదవ్ ప్రదీప్, వ్యాపారవేత్తలు శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, రాజమోహన్ రెడ్డి, హరి నారాయణలు అమ్మవార్లకు నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించి దర్శించుకున్నారు.

## ఓటు ప్రతి పౌరుని సామాజిక బాధ్యత

### : డిప్యూటీ కమిషనర్ ఎన్ కృష్ణారెడ్డి



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

**కొంపల్లి, జనవరి 23, ప్రభాతవార్త**

ఓటు ప్రతి పౌరుని సామాజిక బాధ్యత, దేశ భవిష్యత్తును నిర్ణయించేది మనం వేసే ఓటేనని డిప్యూటీ కమిషనర్ ఎన్ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ ఎలక్షన్ ఆఫీసర్, మేడ్చల్ కలెక్టర్ ఆదేశాల మేరకు జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా కొంపల్లి సర్కిల్ 56, ఆఫీస్ ఆవరణలో ఓటర్ ప్రతిజ్ఞ కార్యక్రమం డిప్యూటీ కమిషనర్ నేతృత్వంలో అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రజాస్వామ్యానికి మూల స్తంభం అని పేర్కొన్నారు. ఎలాంటి భయం ప్రలోభం లేదా ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా ఓటు వేయాల్సిన బాధ్యత ప్రతి పౌరుడుపై ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ మెయింటెనెన్స్ డి విరాట్ రాజ్, ఏఎంసి శ్రీనివాస్ గౌడ్, ఏఈఈ ఎస్‌డబ్ల్యూఎం కృప, ఏఈఈ మెయింటెనెన్స్ కీర్తి రెడ్డి, ఆఫీస్ సిబ్బంది, ఆర్పీలు పాల్గొని జాతీయ ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని డిప్యూటీ కమిషనర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## గాజులరామారంలో అంగరంగ వైభవంగా చిత్తారమ్మ దేవి జాతర



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**జీడిమెట్ల, జనవరి 23, ప్రభాతవార్త**

వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య భాజా భజంత్రీల నడుమ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారంలో చిత్తారమ్మ దేవి జాతర శుక్రవారం ప్రారంభమైంది. ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్య గౌడ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా వెలసిన చిత్తారమ్మ దేవి జాతర ఈ నెల 23 నుండి అంగరంగ వైభవంగా జరగనుంది. 25న ఆదివారం మహా జాతరలో వేలాది మంది భక్తులు తరలి రానుండడంతో ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లను పూర్తి చేశారు. పోలీస్ శాఖతోపాటు జిహెచ్ఎంసి అధికారులు ఈ జాతరలో పాల్గొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు చేపడుతున్నారు.

## యువత క్రీడలలో తమ ప్రతిభను ప్రదర్శించాలి

### -మహంకాళి సికింద్రాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు భరత్‌గౌడ్



జింఖానాలో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న మహంకాళీ సికింద్రాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు భరత్‌గౌడ్.కార్పొరేటర్ చీరె తదితరులు.

**బేగంపేట జనవరి 23,ప్రభాతవార్త**

యువత క్రీడలలో తమ ప్రతిభను ప్రదర్శించాలని మహంకాళీ సికింద్రాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు భరత్‌గౌడ్ పిలుపు నిచ్చారు. ప్రధాన మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు,కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్‌లో నిర్వహించిన క్రీడా పోటీలను భరత్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై టాస్ వేసి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని,వారికి నచ్చిన క్రీడలలో ప్రతిభను ప్రదర్శించి అనుకున్న లక్ష్యాలను సాధించాలని పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా వాలీబాల్,కబడ్డీ,ఖోఖో,క్రికెట్ పోటీలను భరత్‌గౌడ్ టాస్ వేసి ప్రారంభించారు.క్రీడాకారులను పరిచయం చేసుకుని వారిని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి జట్టుకు సర్టిఫికెట్‌తో పాటు మెమెంటోను కార్పొరేటర్ చీరె సుచిత్ర శ్రీకాంత్ తో కల్సి క్రీడాకారులకు అందించారు.ప్రతి టీంకు క్రికెట్ కిట్ అందించారు.ఈ కార్యక్రమంలో మహంకాళీ సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమలి ఆనంద్(నందూ),చీరె సత్యనారాయణ,బీజేపీ నాయకులు, కార్యకర్తలు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## సుల్తాన్‌షాహిలో ఘనంగా నేతాజీ జయంతి

**చాంద్రాయణగుట్ట, జనవరి 23, ప్రభాతవార్త :**



సుల్తాన్‌షాహిలో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ప్రముఖులు

నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతిని శుక్రవారం మొఘల్‌పురా డివిజన్ బిజెపి అధ్యక్షులు కె.భగవతి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. సుల్తాన్ షాహిలోని నేతాజీ విగ్రహానికి మాజీ మంత్రి సి.కృష్ణాయాదవ్, మొఘల్‌పురా ఇన్‌స్పెక్టర్ శ్రీను తదితర ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పా శం సురేందర్, నేతలు ఎం. కుమార్, చేతన్ కుమార్ సూరి, పి.లక్ష్మణ్ పాల్గొన్నారు.

# మంత్రి బందువంటూ ఓ ఘనుడి వసూళ్ల లీలలు

### -కీలక కొలువులో ఉన్న అధికారి అవినీతి దందా...! -అవినీతి అడ్డాగా కూకట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు





రిజిస్ట్రేషన్ కార్యాలయం

**కూకట్‌పల్లి జోన్‌ప్రతినిధి జనవరి 23ప్రభాతవార్త:** కూకట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అవినీతి, అక్రమ వసూళ్ళలో రికార్డు సృష్టిస్తోంది. ఇక్కడ కీలక బాధ్యతల్ని నిర్వహిస్తోన్న ఓ అధికారి ఓ జిల్లాకు చెందిన మంత్రి తన బందువంటూ చెప్పుకుంటూ తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని అక్రమ వసూళ్ళ కేంద్రంగా మార్చి ఫైల్‌కో రేటు ఉన్నతాధికారులకు సపరేట్ అని రేట్ కట్టి తన వసూళ్ళ దందాను కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకున్న చందంగా మంత్రి పేరును బూచిగా చూపి బడా బిల్డర్లతోపాటు రిజిస్ట్రేషన్‌కి వచ్చే వారి వద్ద బిల్డప్ ఇస్తూ పెద్ద మొత్తంలో ముడుపులు ఇస్తే రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు ఏదో ఒక లోపాన్ని చూపిస్తూ రిజిస్ట్రేషన్ చేయకుండా చేసినా ఫైళ్ళను సకాలంలో ఇవ్వకుండా పగలే చుక్కల్ని చూపిస్తున్నట్లు సదరు అధికారిపై ఆరోపణలు ఉన్నాయి. కూకట్‌పల్లి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఓ అక్రమార్కుడు ఇంత బరితెగించి వసూళ్ళకు పాల్పడుతున్నా అటు అవినీతి నిరోధక శాఖతోపాటు ఇటు ఐజి కార్యాలయం అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. అవినీతిలో అరితేరిన కొందరు ఎంత తెలివిగా వ్యవహరిస్తున్నారంటే తమ తప్పులు అక్రమాలు బయట పడకుండా బ్రోకర్లు, కార్యాలయ సిబ్బందితో తమ అక్రమ వసూళ్ళ దందాను చేపిస్తున్నట్లు తెలిసింది. మామూళ్ళ కోసం రిజిస్ట్రేషన్ అధికారులు ప్రజల్ని జలగల్లా పీడిస్తూ అనేక అక్రమాలకు పాల్పడుతున్నప్పటికీ అవినీతి నిరోధక శాఖతోపాటు ఐజి కార్యాలయం ఉన్నతాధికారులు ఎందుకు దృష్టిసారించడం లేదని పలువురు కోరుతున్నారు. ఓ వైపు రిజిస్ట్రేషన్ ఐజి కార్యాలయం అధికారులు ఇస్తున్న ఆదేశాల్ని ఈ కార్యాలయంలో ఎవరూ పట్టించుకోవడంలేదు. గతంలో రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు తనిఖీలు చేసినా తర్వాత ఏ మాత్రం మార్పు లేకపోగా మరింత అక్రమ వసూళ్ళ దందా కొనసాగుతుంది. ఈ వసూళ్ళను నేరుగా కాకుండా బ్రోకర్లతో చేయిస్తూ ఏసీబీకి దొరక్కుండా కొందరు జిమ్మిక్కులకు పాల్పడుతున్నారు. ఏసీబీ అధికారుల నిఘా లేకపోవడంతో అధికారులకు భయం లేకుండా పోయింది. ప్రతి లావాదేవీ వెనుక ఖచ్చితమైన రేట్లు అమలులో ఉన్నాయి. లంచాలు ఇస్తే సరే లేకుంటే ఏవో సాకులు చూపిస్తూ రిజిస్ట్రేషన్లు చేయడంలేదు. స్థిర చర ఆస్తులను అమ్మినా కొనుగోలు చేసినా అధికారుల చేతులు తడపాల్సిందే. బ్రోకర్లు, కార్యాలయంలో వాటాలు పంచుతున్నారు. అధికారులు నేరుగా డబ్బులు తీసుకుంటే ఏసీబీకి అడ్డంగా బుక్ అవుతామని వీరి ద్వారా వ్యవహారాలు చక్కపెడుతున్నారు. ఈ రిజిస్ట్రేషన్ కార్యాలయం పరిధిలో ఎక్కువ కొనుగోలు, అమ్మకాలు జరుగుతుండడంతో రిజిస్ట్రేషన్‌కి వచ్చే వారి తాకిడి అధికంగా ఉంటుంది. మామూళ్ళు ఇచ్చే స్తోమత లేక పనులు జరుగని వారు అనేక అవస్థలకు గురవుతు న్నారు. రిజిస్ట్రేషన్ చేసుకునే ఆస్తి విలువనుబట్టి లంచాలు డిమాండ్ చేస్తున్నారు. వివిధ రిజిస్ట్రేషన్లకు గాను నిత్యం లక్షలాది రూపాయల మామూళ్ళు వస్తున్నాయి. ఈ కార్యాలయంలో బ్రోకర్లదే హవా, వారిని సంప్రదించకుండా నేరుగా అధికారుల వద్దకు వెళితే పనులు కావడంలేదు. ఎవరిని సంప్రదిస్తే పని జరుగుతుందో కూడా కార్యాలయ అధికారులు చెబుతారు. ఉన్నతాధికారుల నిఘా కొరవడడంతో కొందరు మామూళ్ళ కోసం రిజి స్ట్రేషన్ కోసం వచ్చే వారిని తమ చుట్టూ తిప్పుకుంటున్నారు. లంచాలు ఇస్తే సరే లేదంటే ఏవేవో సాకులు చెబుతూ రిజిస్ట్రేషన్లుచేయడంలేదు. ఒక్క డాక్యుమెంట్ పని పూర్తయి రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తి వేలకు వేలు. లక్షలాది రూపాయలు లంచాలు ఇవ్వాల్సి వస్తుదంటే ఎంతగా ఇక్కడ అవినీతి పేరుకుపోయిందో అర్థం చేసుకోవచ్చు. ఇల్లు, ప్లాటు, ఫ్లాటు , భూమి కొనుగోలు రిజిస్ట్రేషన్ల కు పెద్ద మొత్తంలో మామూళ్ళు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. డబ్బులు చెల్లించని వారిని డాక్యుమెంట్లు, సర్టిఫికెట్లు ఇవ్వకుండా తిప్పుకుంటున్నారు. అయితే బ్రోకర్లతో డబ్బులు వసూలు చేయిస్తూ తాము ఎలాంటి డబ్బులు డిమాండ్ చేయడంలేదని తెలివిగా చెబుతున్నారు. ఈ అవినీతి తతంగమంతా బయట ప్రైవేట్ వ్యక్తులు, బ్రోకర్లుకొందరు సన్నిహితులైన వ్యక్తులతో జరుగుతుందనేది వాస్తవం. రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆస్తి విలువను బట్టి లంచాల డిమాండ్ వుంది

## ప్రతి ఒక వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలి



కోఠి ఆంధ్రబ్యాంకు చౌరస్తా వద్ద వాహనదారునికి గులాబి పువ్వును అందచేస్తున్న ట్రాఫిక్ ఏసిపి లక్ష్మన్,ట్రాఫిక్ పోలీసు అధికారులు

**బేగంబజార్,జనవరి 23ప్రభాతవార్త:** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ పోలీసులు రోడ్డు భద్రతపై వాహనదారులకు,పుట్‌పాత్ వ్యాపారులకు అవగాహన కల్పించారు.శుక్రవారం కోఠి ఆంధ్రబ్యాంకు చౌరస్తా వద్ద ట్రాఫిక్ అడ్మిన్ ఎసిపి లక్ష్మన్,బేగంపేట టి.టి.ఐ ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ నాగుల అశోక్,సుల్తాన్ బజార్ ట్రాఫిక్ పోలీసులు సిబ్బంది ఆధ్వర్యంలో చిరువ్యాపారులకు,వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ అడ్మిన్ ఎ.సి.పి లక్ష్మన్ మాట్లాడుతూ నగరంలోని పుట్‌పాత్‌లను అక్రమించి ట్రాఫిక్ అంతరాయం కలిగించరాదన్నారు.రోడ్డుపై భద్రతతోపాటు ఇతరుల భద్రత కోసం ట్రాఫిక్ నియమ, నిబంధనలను పాటించాల్సిన అవశ్యకత గురించి అవగాహన కల్పించినట్లు చెప్పారు.బేగంపేట టి.టి.ఐ ఇన్స్‌పెక్టర్ నాగుల అశోక్ మాట్లాడుతూ..మద్యంసేవించి వాహనం,నడపడం,మొబైల్,ఫోన్ వినియోగం ,రాంగ్‌రూట్, డ్రైవింగ్ రెడ్ సిగ్నల్ జంపింగ్,అతివేగం,ట్రిపుల్‌రైడ్ మానుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో సుల్తాన్‌బజార్ ఎస్.ఐ జి.నిరంజన్,సిబ్బంది,టి.టి.ఐ బేగంపేట్ సిబ్బంది సాయికుమార్,కృష్ణ చిరువ్యాపారులు పాల్గొన్నారు.

## అక్షర తపస్విలోని కవితలు రఘురామ్ సాహిత్య మణిపూసలు : డా. కె.వి.రమణాచారి



అక్షరతపస్వి కవితాసంపుటిని ఆవిష్కరిస్తున్న రమణాచారి, బాలాచారి, నరసింహారెడ్డి, పార్వతీశం, రఘురామ్, వల్లీశ్వర్ తదితర అతిథులు

**రవీంద్రభారతి, జనవరి 23 ప్రభాతవార్త :** అక్షర తపస్వి కవితా సంపుటిలోని ఆణిముత్యాల్లాంటి కవితలు, అంత్యప్రాసలు రచయిత రఘురామ్ సాహిత్య మణిపూసలని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి అన్నారు. కిన్నెర ఒక సారస్వత సాంస్కృతిక సంస్థ అని, సంస్థ కార్యదర్శిగా తన పేరునే మార్చుకున్న కిన్నెర రఘురామ్‌గా గొప్పగా చేస్తున్న కవితా రచనలతో ఈ ఉగాది నుండి కవి రఘురామ్‌గా రూపొంది పరిగణింపబడాలని ఆకాంక్షించారు. ప్రతీనెల మొదటి, మూడో శనివారాల్లో జరుపుతూ అందులో భాగంగా అక్షర తపస్వి కవితా సంపుటిని ఆవిష్కరింపజేసిన సంకల్పం శ్లాఘనీయమని, సంకల్ప శుద్ధి ఉండే సంకల్పసిద్ధి కూడా ఉంటుందని కార్యదర్శి డా. నామోజు బాలాచారిని అభినందించారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమీ నిర్వహణలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో సాహిత్య అకాడమీ కార్యదర్శి డా. నామోజు బాలాచారి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథులు డా. ఏనుగు నరసింహారెడ్డి, గౌరవ అతిథులు డా. ఓలేటి పార్వతీశం, జి.వల్లీశ్వర్, కృతిస్వీకర్త పి.వి.చలం, తొలిప్రతి స్వీకర్త ఎ.ఆర్.కె.నియోగి తదితరులతో కలిసి కిన్నెర కార్యదర్శి మద్దాళి రఘురామ్ రచించిన అక్షర తపస్వి కవితా సంపుటిని ఆవిష్కరించారు. అనంతరం రచయిత ఎం.రఘురామ్ ఎ.ఆర్.కె.నియోగిని ఘనంగా సత్కరించి తొలిప్రతిని, పి.వి.చలంను ఘనంగా సన్మానించి అక్షరతపస్విని అంకితమిచ్చారు. తదుపరి తెలంగాణ సాహిత్య అకాడమీ అతిథుల చేతులమీదుగా రచయిత కిన్నెర రఘురామ్‌ను ఘనంగా సత్కరింపజేశారు.

## బిజెపి ఆధ్వర్యంలో రైతుల సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న దత్తాత్రేయ

**దుండిగల్, జనవరి 23, ప్రభాతవార్త**

దుండిగల్ సర్కిల్ బీజేపీ ఆధ్వర్యంలో రైతు సమస్యలపై బౌరంపేట్‌లో శుక్రవారం రైతుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హర్యానా హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పంచాయతీ నుండి జిహెచ్ఎంసిలో విలీనమైన తర్వాత కన్జర్వేషన్ జోన్లు రైతులకు శాపంగా మారిందని మల్టీజోన్ మార్చే వరకు మీ వెంటే నేనుంటా అని భరోసా ఇవ్వడం జరిగింది. సామాన్య సన్న చిన్నకారు రైతులే ఎక్కువగా ఉన్నారు, వారికి జరిగే నష్టం అపారమైనదని, రైతుల నుండి ముఖ్యమంత్రికి ఇవ్వడానికి వినతి పత్రాలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం తర్వాత త్వరలో ముఖ్యమంత్రిని వివిధ సమస్యలపైన కలిసి విన్నవించి కచ్చితమైన పరిష్కారం కోరుతానని, వాళ్ళు స్పందించని యెడల 50 వేల మందితో ఉద్యమ రూపంలో కూడా ప్రభుత్వాన్ని మెడలు వంచి సాధించుకుందాం అని రైతులకు సూచించారు. 70 ఏండ్ల నుండి వాళ్ళ అధీనంలో ఉన్న లావణ్య పట్టాలు, ఔటర్ రింగ్ రోడ్డు సొంత పొలంలో నుండి వెళ్లినా కానీ వారి పొలంలోకి దారి ఇవ్వకుండా హెచ్ ఎండి అధికారుల దారిని తొలగించడంపై స్పందించి వివరించడం జరిగింది. అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమం బీజేపీ జిల్లా ఇంచార్జి అధ్యక్షులు బౌరంపేట్ మాజీ సర్పంచ్‌లు డా ఎస్ మల్లారెడ్డి, అర్కల వీరేశం గౌడ్, కొమ్ము మంగమ్మ, మాజీ ఎంపీటీసీలు ఎస్ జంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి డి విగ్నేశ్వర్ చారీ, సీనియర్ నాయకులు నల్ల రామచంద్రరెడ్డి, డి ప్రభాకర్ రెడ్డి, సరిగారి సత్తిరెడ్డి,ఆకుల సత్యనారాయణ, పి మాధవరెడ్డి, ఆకుల మల్లేష్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు దమ్మగారి సీతారాంరెడ్డి, తురాయి భానుగౌడ్, నాయకులు ఆర్ నర్సింహా చారి, ఆకుల విజయ్, యశ్వంత్, చిన్న, తలారి రాజ్ కుమార్, నామాల శ్రీకాంత్, విష్ణు తదితరులు నాయకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమన్వయంతో అధికారులు పనులు చేయాలి : ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



నల్లకుంటలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ వై.అమృత

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త**

నల్లకుంట డివిజన్‌లో శుక్రవారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ స్థానిక కార్పొరేటర్ వై.అమృతతో కలిసి అభివృద్ధి పనులను ప్రారంభించారు. డివిజన్ పరిధిలోని సంజీవయ్యనగర్‌లో 28లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన సీసీ రోడ్డు పనులను చేపట్టారు. అంతకు ముందు, అనంతరం ఎమ్మెల్యే, కార్పొరేటర్లు వివిధ ప్రభుత్వ అధికారులతో కలిసి బస్తీలో పర్యటించారు. వారి సమస్యలను తెలుసుకొని అధికారులకు తగు సూచనలు అందజేస్తూ వేగవంతంగా పనులు చేపట్టాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో అభివృద్ధి పనులను చేపట్టాలన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, డివిజన్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. సంజీవయ్య నగర్ బస్తీలో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పిస్తామని హామీ ఇచ్చారు. చేపడుతున్న అభివృద్ధి పనులను కొందరు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, వారిపట్ల చర్యలు తప్పవన్నారు. అంబర్‌పేట నియోజకవర్గంలో ఎక్కడ సమస్యలు నెలకొన్న నేరుగా తనను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఈ ఈ ప్రవీణ్ కుమార్, ఏఈ రోహిత్, ఏఈ పవన్, వర్క్ ఇన్‌స్పెక్టర్ నరేంద్ర స్థానిక నాయకులు, బిజెపి, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, బస్తీవాసులు పాల్గొన్నారు.

**నిమ్స్‌లో చికిత్సకు ఎన్‌వోసీ..**

కాచిగూడ డివిజన్ మోతిమార్కెట్‌కు చెందిన వేణుకు నిమ్స్ ఆస్పత్రిలో చికిత్సకు అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సహాయ సహకారాలు అందించారు. ఆస్పత్రి చికిత్స కోసం అయ్యే వైద్య ఖర్చుల కోసం ఆయన సిఎంఆర్‌ఎఫ్ ద్వారా లక్ష విలువగల ఎన్‌వోసీ రోగి కుటుంబానికి అందజేశారు.పేద, మధ్యతరగతి వర్గాలకు ఖరీదైన వైద్యసహాయం కోసం ఎన్‌వోసీ అందజేసినట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పేర్కొన్నారు.

## సిటీ సివిల్ కోర్టు ప్రభుత్వ ప్లీడర్‌గా బొజ్జయ్య



**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త**

సిటీ సివిల్ కోర్టు ప్రభుత్వ ప్లీడర్‌గా సీనియర్ న్యాయవాది ఎన్.బొజ్జయ్య (గణేష్) నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఆయన నియామకం పట్ల పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. న్యాయవాద వృత్తిలో ఆయన అందించిన సేవలకు గుర్తింపు లభించిందని, సివిల్, క్రిమినల్ కేసులలో ప్రభుత్వం తరపున కోర్టులో సమర్థవంతంగా ప్రాతినిధ్యం వహిస్తారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ప్రభుత్వ ప్లీడర్‌గా నియమితులైన సందర్భంగా బొజ్జయ్యను ఆయన సహచరులు ఘనంగా సన్మానించారు.ఆయనను కలిసిన వారిలో శేఖర్, శ్రీనివాస్,వెంకటేష్ ,తదితరులు ఉన్నారు.

## 25న ఉచిత వైద్య శిబిరం...

**కూకట్‌పల్లి, జనవరి 23, ప్రభాతవార్త :**

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట్‌లో ఈనెల 25న హోమ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు అంబటి శ్రీనివాస్ ఓ ప్రకటనలో తెలియజేశారు. అమోర్ ఆసుపత్రి, ఆరాధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో మున్సిపల్ సర్కిల్ కార్యాలయం దగ్గర ఆదివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు వైద్య శిబిరం జరుగుతోందని తెలియజేశారు. బిపి షుగరు ఈసీజీ కంటి దంత వైద్య పరీక్షలతోపాటు జనరల్ ఫిజీషియన్ డాక్టర్లు అందుబాటులో ఉంటారని ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాల్సిందిగా అంబటి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

## బొగ్గు స్కాంపై సమాధానం చెప్పలేకే అక్రమ నోటీసులు

### : మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి

**దుండిగల్, జనవరి 23, ప్రభాతవార్త**

బొగ్గు స్కాంపై సమాధానం చెప్పలేకే ఈ అక్రమ నోటీసులు అని మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలనా వైఫల్యం, వరుస స్కాంల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే సిట్ నోటీసులు అంటూ, అనవసర విచారణలు చేస్తుందని, సింగరేణిలో జరిగిన బొగ్గు స్కామ్ గురించి దేశమంతా చర్చనీయం కావడంతో నిజాలు బయటకు వస్తాయేమో అని భయపడి సిట్ విచారణ అంటూ కాలక్షేపం చేస్తుందని అన్నారు. ఇది రాజకీయంగా ఎదుర్కోలేక కేవలం కక్ష సాధింపు చర్య మాత్రమేనని, ఇది డైవర్షన్ పాలిటిక్స్ విచారణ మాత్రమే కానీ కేసులో ఏం పస లేదన్నారు. మీరు ఎన్ని నోటీసులు ఇచ్చిన, ఎన్ని విచారణలు చేసిన మా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎప్పుడూ సిద్ధంగానే ఉంటారని, వారికి మేము, మా కార్యకర్తలు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.

## ప్రిన్సిపల్‌కు రెండేళ్ల జైలు శిక్ష

**అత్తాపూర్ జనవరి23,ప్రభాతవార్త :**

విద్యార్థుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ప్రిన్సిపల్‌కు రాజేంద్రనగర్ కోర్టు జడ్జిపి. ఆంజనేయులు రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ శుక్రవారం తీర్పు వెలువరించారు. పోక్సో కోర్టు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేశ్వర్‌రెడ్డి వివరాల మేరకు... కూకట్‌పల్లిలో ఉండే ముకేష్ రెడ్డి(30) మియాపూర్‌లో ఓ జూనియర్ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్నారు. అదే కళాశాలలో ఓ బాలిక (16) ఇంటర్ రెండో సంవత్సరం చదువుతోంది. 2019 నవంబరు 8వ తేదీన సాయంత్రం విద్యార్థులు చదువుకునే సమయంలో ముకేష్ రెడ్డి బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించాడు.విద్యార్థులు తల్లిదండ్రుల దృష్టికి తీసుకుపోగా మియాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి ప్రిన్సిపల్‌ను అరెస్టు చేశారు. దీనిపై వాదనలు పూర్తి కావడంతో ముకేష్ రెడ్డికి న్యాయస్థానం దోషిగా తేల్చింది. రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది.

## నిబంధనలు పాటిద్దాం... ప్రమాదాలను నివారిద్దాం...

### - నార్సింగి ట్రాఫిక్ ఆర్.ఐ ప్రదీప్



హైదర్షాకోట్‌లోని ఇసుక లారీల అడ్డాలో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ఆర్.ఐ ప్రదీప్, ఎస్.ఐ కృష్ణల దృశ్యం

**నార్సింగి, జనవరి 23 ప్రభాతవార్త :** నిబంధనలు పాటిద్దాం... రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం... అని నార్సింగి ట్రాఫిక్ ఆర్.ఐ ప్రదీప్ పేర్కొన్నారు. శుక్రవారం హైదర్షాకోట్ డివిజన్‌లోని ఇసుక లారీల అడ్డా వద్ద డ్రైవర్లందరికి నేషనల్ రోడ్ సేఫ్టీ అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్.ఐ ప్రదీప్, ఎస్.ఐ కృష్ణలు మాట్లాడుతూ ముఖ్యంగా ఇసుక లారీలు, టిప్పర్ల డ్రైవర్లు చాలా జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. అధిక లోడుతో లారీలు, టిప్పర్లు వెళ్తుంటాయని వీటిని నడిపే డ్రైవర్లు తగినంత రెస్ట్ తీసుకున్న తరువాతనే వాహనాలు నడుపాలని సూచించారు. ఏమాత్రం ఏమరపాటుకు గురైనా తమతో పాటు ముందున్న వాహనదారుల ప్రాణాలు కూడా పోయే ప్రమాదం ఉందన్నారు. ఇటీవల చేవెళ్లలో ఓ కంకర్‌లోడ్‌తో వెళ్లే టిప్పర్ బీభత్సం సృష్టించి 30.మంది వరకు ఆర్టీసి బస్సులోని ప్రయాణీకుల ప్రాణాలను బలి తీసుకుందన్నారు. భారీ లోడ్‌తో వెళ్లే లారీలు, టిప్పర్లు, ఆర్ఎంసి వాహనాలు తోలే డ్రైవర్లు నెమ్మదిగా వాహనాలు తోలి సురక్షితంగా గమ్య స్థానాలకు చేరుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఇసుక లారీల డ్రైవర్లు పాల్గొన్నారు.

## ఐసిఎస్ఐ చైర్‌పర్సన్‌గా శిల్పాబంగ్ ఎంపిక

**నాంపల్లి, జనవరి 23 ప్రభాతవార్త :** ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా ఐసిఎస్ఐ, హైదరాబాద్ చాప్టర్ నూతన కార్యవర్గం ఎంపికైనట్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి.శ్రీనివాస్ శుక్రవారం ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. చాప్టర్ నూతన ఛైర్‌పర్సన్‌గా శిల్పాబంగ్, వైస్‌ఛైర్మన్‌గా కంకణి పవన్, కార్యదర్శిగా ఎ.కార్తీక్, కోశాధికారిగా నవీన్ శేఖర్, కార్యవర్గ సభ్యులుగా మంజీత్ బుచ్చా, గమిని శ్రీలక్ష్మీనారాయణగుప్తా, తంగిరాల లలితాదేవిలు, ఎక్స్ అఫీషియో సభ్యులుగా రాజవోలు వెంకటరత్నం, తిరునగరి మహదేవ్‌లు నియమితులయ్యారని తెలిపారు. ఈ నూతన మేనేజింగ్ కమిటీల కాలపరిమితి 2027 జనవరి 18 వరకు కొనసాగుతుందని చెప్పారు. భారత ప్రభుత్వ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ పరిధిలో పనిచేస్తున్న ఐసిఎస్ఐ సంస్థ కంపెనీ సెక్రటరీస్ కోర్సులలో విద్యార్థులకు అత్యుత్తమ నాణ్యత కలిగిన విద్యను అందిస్తూ వృత్తిపరమైన సిఎస్‌లను తయారుచేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు నూతన ఛైర్‌పర్సన్ శిల్పాబంగ్ తెలిపారు.

## ఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో చీరెలు,బ్లౌజు పీసుల వేలం టెండర్లు



శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయంలో చీరెలు,బ్లౌజు పీసుల వేలం నిర్వహిస్తున్న ఈ ఓ.తదితరులు.

**బేగంపేట జనవరి 23,ప్రభాతవార్త**

సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి దేవాలయంలో శుక్రవారం 2026.2027సంవత్సరానికి చీరెలు,బ్లౌజు పీసుల వేలం నిర్వహించగా రూ 5,10,000లు అదనంగా డి.మణికాంత్ టెండర్ దక్కించుకున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్‌రెడ్డి తెలియజేసారు.2025.2026సంవత్సరంలో రూ 52,05,000లకు పాట ఉండగా ఈ ఏడాది రూ 5,10,000లు ఎక్కువకు పాట పోయింది. కొబ్బరి కాయల సేకరణ హక్కు గత ఏడాది(2025,2026) రూ 9,15,000లు పోగా ఈ ఏడాది (2026.2027)రూ 16,05,000లుకు కె.రమేష్ దక్కించుకున్నారు.రూ 6,90,000లు గతం కంటే అదనంగా పాట పోయింది.ప్రతి నిత్యం పూల అలంకరణ పూల సప్లై గత ఏడాది రూ 1,01,970లు పోగా ఈ ఏడాది రూ 1,18,490లు యం.రవిందర్ టెండర్ దక్కించుకున్నారు.పండుగ రోజులలో పూల అలంకరణ,పూల సప్లై గత ఏడాది రూ 5,00,000లు పోగా ఈ ఏడాది రూ 5,21,000లు కు యం.రవీందర్ దక్కించుకున్నారు.వివిధ పండుగలలో విద్యుదీకరణ మైకు ఏర్పాటు గత ఏడాది రూ 2,50,000లు పోగా ఈ ఏడాది రూ 2,61,000లు అజయ్ టెండర్ దక్కించుకున్నట్లు ఈ ఓ తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కుటుంబసభ్యులు ,సభ్యులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి



**అత్తాపూర్ జనవరి23,ప్రభాతవార్త :**

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా హైదర్‌గూడలో పరాక్రమ దివస్ కార్యక్రమాన్ని నేతాజీ సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సుల్గే వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అత్తాపూర్ కార్పొరేటర్ సంగీత అతిథిగా హాజరై సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నేతాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదర్గూడా నుంచి జనప్రియ వరకు 2కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల రాజకీయ నాయకులు కొలను సుభాష్ రెడ్డి, వై శ్రీధర్. మల్లారెడ్డి, ఎం కొమురయ్య, జయానంద్ రెడ్డి,చె ట్టి గారి నరేందర్, ప్రణవభక్త సమాజం అధ్యక్షులు నరసింహ, సామాజిక కార్యకర్తలు మేడం మధు,కడెం సుధాకర్ సహదేవ రెడ్డి రమేష్ సుధాకర్ రెడ్డి వరదరాజు రెడ్డి సోమారం రవి సోమారం రాజ్ కుమార్ బొక్క బాల్ రెడ్డి మహేందర్ ఐలయ్య . హరి నాథ్ అశోక్ విజయ్ జగన్ హరినాథ్ నేతాజీ యువజన సంఘ నాయకులు రాజేందర్ ధనంజయ హనుమంత్ రెడ్డి శ్రీశైలం శ్రీనివాస్ శేఖర్ కమలేకర్ రాజు కిట్టు అజయ్ గౌతమ్ బాలకృష్ణ సతీష్ పాల్గొన్నారు.

### విద్యాభ్యున్నతికి ప్రతిఒక్కరి సహాయం అవసరం :

**కుత్బుల్లాపూర్, జనవరి 23 ప్రభాతవార్త**

శ్రీ సరస్వతి మాత ఆశీస్సులతో విద్యాభివృద్ధికి సంఘంలోని ప్రతిఒక్క రూ సహాయ, సహకారాన్ని అందించి తోడ్పడాలని చింతల్ కుత్బుల్లాపూ ర్ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు జూలూరు విజయ్‌కుమార్‌గుప్తా విజ్ఞప్తి చేశారు. వసంతపంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని నిరుపేద విద్యార్థి కి పాఠశాలకు దూరమవుతుదనే ఉద్దేశంతో ఉచితంగా సైకిల్‌ను బహుకరించారు. వసంతపంచవి పర్వదినాన్ని పురస్కరించుకుని నిఖిల్‌అనే విద్యార్థికి సైకిల్‌తోపాటు స్కూల్ యూనిఫామ్‌ను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు.

IN THE COURT OF HON'BLE PRL. DISTRICT JUDGE AT SANGAREDDY
O.S.No. 04 OF 2026.

Between:
Smt. Ningagalla Vasantha and others ...Plaintiffs
AND
The Tahsildar, Ramchandrapuram and another ...Defendants

To,
To whomsoever it may concern. (Defendant No.2)

Take notice that plaintiffs filed the above suit vide O.S.No. 04 of 2026 for declaration, declaring the plaintiffs as legal heirs and family members of Late Ningagalla Raju S/o N. Vittalaiah in respect of Lands bearing Sy.No. 177/EE4, adm. Ac.1-01 Guntas, situated at Kollur Village, Ramchandrapuram Mandal, Sangareddy District and same is stands posted to 02-02-2026 at 10.30 AM for your appearance before the Hon'ble Prl. District Judge at Sangareddy. In default of your appearance on that day then the matter will be heard Exparte and decided accordingly.

// BY ORDER OF THE COURT//

Sd/- M. Anjaiah,
M. Chiranjeevi
Advocates
Sangareddy

# ఘనంగా నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి


జయంతి కార్యక్రమంలో ఫోరమ్ నాయకులు


నివాళులు అర్పిస్తున్న జనజాగరణ సమితి నాయకులు


గణేష్‌పల్లిలో నివాళులర్పిస్తున్న నేతలు


నివాళులర్పిస్తున్న ఏబీవీపీ నాయకులు


నివాళులు అర్పిస్తున్న విద్యార్థులు


విగ్రహానికి పూలమాలలు వేస్తున్న చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి


నేతాజీ జయంతిని జరుపుకుంటున్న దృశ్యం

**సంగారెడ్డిలో...**

**ఫోరమ్ ఫర్ బెటర్ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి...**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 23, ప్రభాతవార్త:**
నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రం నేతాజీనగర్‌లోగల నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఫోరమ్ ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్‌కుమార్, సహాకార్యదర్శి పాండురంగం, సభ్యులు తాండ్ర రాజు, డి.సుమన్ తదితరులు పాల్గొన్నారు.

**జనజాగారణ సమితి ఆధ్వర్యంలో నేతాజీ జయంతి...**
నేతాజీ జయంతి సందర్భంగా జనజాగారణ సమితి ఆధ్వర్యంలో నేతాజీ విగ్రహానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జనజాగరణ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి సాయికిరణ్, హిందూవాహిని నాయకులు విష్ణు, సాయితేజ, కాలనీపెద్దలు పాల్గొన్నారు.

**గణేష్‌పల్లిలో...**

**మర్కుక్, జనవరి 23, ప్రభాతవార్త:**
నేతాజీ జయంతిని మండలపరిధిలోని గణేష్‌పల్లి చౌరస్తాలో స్థానిక సర్పంచ్ పుట్ట రామరాజు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కనకయ్య, కవిత రాంమోహన్‌రెడ్డి, బాల్‌నర్సయ్య, కొండల్‌రెడ్డి, ఉపసర్పంచ్‌లు నర్సింలు, రామ్‌రెడ్డి, శ్రీకాంత్, మాజీ సర్పంచ్ మంజుల శ్రీరామ్, మహేష్, రామకృష్ణారెడ్డి, కృష్ణ, గుడాల శేఖర్‌గుప్త, భీమ్‌రాజ్, అంగన్వాడీ టీచర్ కవిత, నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

**గజ్వేల్‌లో...**

**గజ్వేల్, జనవరి 23, ప్రభాతవార్త:**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవిపి గజ్వేల్ శాఖ ఆధ్వర్యంలో నేతాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి గురు, అరవింద్, ప్రదీప్, జశ్వంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

**పాపన్నపేటలో...**

**పాపన్నపేట, జనవరి 23, ప్రభాతవార్త:**
నేతాజీ మండల కేంద్రమైన పాపన్నపేటలో ప్రధాన చౌరస్తాలోగల నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు వినయ్. విగ్నేష్. నిఖిల్ రెడ్డి. రవికుమార్. ప్రవీణ్. సుధాకర్ . శివ. భవాని ప్రసాద్. అంజి. నరేష్. నితిన్. అజయ్ తదితరులు పాల్గొన్నారు.

**గుమ్మడిదలలో...**

**గుమ్మడిదల, జనవరి 23, ప్రభాతవార్త:**
నేతాజీజయంతిని సంగారెడ్డిజిల్లా గుమ్మడిదల మండలం మున్సిపాలిటీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మంద భాస్కర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, మొగులయ్య, సందీప్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, సూర్యనారాయణ, భాస్కర్, మోహన్, నర్సింలు, ఆంజనేయులు, రవికాంత్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, యాదాకిషన్, సత్యనారాయణచారి, దామోదర్‌చారి, కుమార్ గౌడ్, శంకర్, మురళి, దీపక్ తదితర నాయకులు, యువకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

**నాగల్‌గిద్దలో...**

**నాగల్‌గిద్ద, జనవరి 23, ప్రభాతవార్త:**
సామాజిక సేవకులు ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి ఓంప్రకాష్ ఆధ్వర్యంలో జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో యువకులు బోయిని శ్రీనివాస్, సురేష్‌గౌడ్, పండరిరావు పాటిల్, అశోక్‌రెడ్డి, శివకుమార్, పండరిరెడ్డి, వంశీరెడ్డి, గోపిరాజ్, బాల్గొండ అనిల్‌కుమార్, అంబాదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాల పూర్వ విద్యార్థులకు సన్మానం


పూర్వ విద్యార్థులకు సన్మానిస్తున్న కళాశాల ప్రిన్సిపల్,సిబ్బంది

**హత్నూర జనవరి 23,ప్రభాతవార్త:**
తెలంగాణ ప్రభుత్వ ఇంటర్మీడియట్ కమిషనర్ ఆదేశాల ప్రకారం జూనియర్ కళాశాలల మరియు పేరెంట్స్ ఆధ్వర్యంలో శుక్రవారం హత్నూర జూనియర్ కళాశాలలో చదివి వివిధ ఉన్నత స్థాయిలో ఉన్న పూర్వ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ కుమార్ మరియు కళాశాల లెక్చరర్స్ గోవర్ధన్ రవి శ్రీహరి, భూమేష్, జ్యోతి, రవి నాగరాజు మరియు రాజు ఆధ్వర్యంలోలీ. సంగమేష్ హయ్యర్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, నందిగం శ్రీనివాస్ అడ్వకేట్, మహమ్మద్ మసూద్ హెల్త్ డిపార్ట్మెంట్స్, కొవ్వూరు మహేష్ పోలీస్ డిపార్ట్మెంట్స్న్, నై కోటి రాంకుమార్ బ్యాంక్ ఎంప్లాయ్ ,విజయలక్ష్మి పంచాయతీ సెక్రెటరీ, శ్రీకాంత్ ఇంజనీర్ లను శాలువాలతో సన్మానించారు

## కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే


కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, జనవరి 23, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని జుక్కల్ శివారులో గల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఎన్‌సీసీఎఫ్ వారి ఆధ్వర్యంలో మార్క్ ఫెడ్ వారి సౌజన్యం తో మరియు నిజాంపేట్ మండల పరిధిలోని బాచేపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో టీజీ ఎన్‌సీసీఎఫ్ వారి ఆధ్వర్యంలో మార్క్ ఫెడ్ వారి సౌజన్యంతో ప్రభుత్వ మద్దతు ధర 8000 రూపాయలతో కొనుగోలు చేస్తున్న సందర్భంగా కందుల కొనుగోలు కేంద్రాన్ని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు నూతన్ కుమార్, నూతన సర్పంచ్లు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## న్యాల్‌కల్‌లో ఓటరు నమోదుపై ప్రతిజ్ఞ


న్యాల్‌కల్‌లో ఓటరు నమోదుపై ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

**న్యాల్‌కల్, జనవరి 23, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని రెవిన్యూ కార్యాలయ ఆవరణలో శుక్రవారం ఓటరు నమోదుపై ప్రతిజ్ఞ చేశారు. 18సంవత్సరాల వయసు నిండిన వారు ఓట హక్కును నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఎన్నికల సందర్భంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసీల్దార్ ప్రభులు, డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డిలు విద్యార్థులకు సూచించారు.

## సిర్గాపూర్ పాఠశాలలో జాతీయ ఓటరు దినోత్సవం


జాతీయ ఓటర్ దినోత్సవం జరుపుకుంటున్న దృశ్యం

**సిర్గాపూర్, జనవరి 23, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఓటు విలువ ఎంత గొప్పదో వివరించారు.

## పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**సిర్గాపూర్, జనవరి 23, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో శుక్రవారం పద్మశాలి సంఘం క్యాలెండర్‌ను గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌రరావు పాటిల్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు బాల్‌శెట్టి, గ్రామ అధ్యక్షులు జగన్, ఉపాధ్యక్షులు దశరథ్, గౌరవ అధ్యక్షులు, మాజీ ఎంపిపి ఉపాధ్యక్షులు రామచందర్, ఉప సర్పంచ్ బిక్షపతి యాదవ్, మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్, ఎస్‌బిఐ మేనేజర్ వెంకటేశ్వర్, మాజీ ఎంపిటిసి సభ్యులు సంజీవన్‌రావు పాటిల్, గ్రామ ప్రముఖులు కళ్యాణ్‌రావు, వార్డు సభ్యులు నరరసింహులు, రాజు, ప్రేమ్, లింగం, అబ్దుల్ హుస్సేన్, నాందేవ్, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లాదుర్గం కళాశాలలో మెగా పేరెంట్స్ సమావేశం


అల్లాదుర్గం కళాశాలలో మెగా పేరెంట్స్ సమావేశం దృశ్యం

**అల్లాదుర్గం, జనవరి 23, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాల మేరకు మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ యు తుకారాం మాట్లాడుతూ రాబోయే వార్షిక పరీక్షలలో ప్రతి విద్యార్థి మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యేలా ప్రణాళికలు సిద్దం చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టిని సారించాలన్నారు. ఉన్నత స్థాయిలో స్థిరపడిన కళాశాల పూర్వ విద్యార్థులు రాయిపల్లి వీరప్ప, బాలరాజ్, అనిత, గణేష్, పాండు, పవిత్ర, కే బ్రహ్మంలను కార్యక్రమానికి ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. పూర్వ విద్యార్థులు తమ సక్సెస్‌కు గల కారణాలను వివరించారు. కార్యక్రమంలో స్టూడెంట్స్ కౌన్సిలర్ సి నరసింహారెడ్డి, అధ్యాపకులు శ్యామరావు, పి రవికుమార్, రవీందర్, శివకుమార్, డాక్టర్ దత్తు, శంకర్, ప్రవీణ్, పోషకులు పాల్గొన్నారు.

## సరస్వతీమాతను దర్శించుకున్న కలెక్టర్


సరస్వతి అమ్మవారికి పూజ చేస్తున్న కలెక్టర్ హైమావతి

**చిన్నకోడూరు, జనవరి 23, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో గల సరస్వతి క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ కె.హైమావతి వసంత పంచమి సందర్భంగా సందర్శించారు. క్షేత్రంలోని సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అమె వెంట రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

## సిద్దిపేటలో ఘనంగా వసంతపంచమి

**సిద్దిపేట అర్బన్, జనవరి 23, ప్రభాతవార్త:**
సిద్దిపేట పట్టణంలోని వివిధ ప్రైవేటు పాఠశాలల్లో శనివారం వసంత పంచమి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని భారత్‌నగర్ శ్రీవాణి స్కూల్‌లో వసంత పంచమి పర్వదినం సందర్భంగా విద్యాదేవి సరస్వతి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ప్రత్యేకంగా పూజించారు. కార్యక్రమంలో గణపతి పూజ, సరస్వతి పూజ అక్షరాభ్యాసంతో పాటు కుంకుమార్చన నిర్వహించారు. 15 మంది విద్యార్థులకు అక్షరాభ్యాసం నిర్వహించగా 40 మంది మహిళలు కుంకుమార్చనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పెన్నులు,పుస్తకాలు, పలక, బలపాలు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సి.హెచ్.సత్యం, ప్రిన్సిపల్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎన్సాన్‌పల్లి తులిప్స్ యూపిఎస్‌లో వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సరస్వతి పూజ చేసారు. బాసరలో అర్చన చేయించిన కుంకుమను విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ నాగలత కోటేశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే మెరీడియన్ వసంత పంచమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్లు దేవేందర్‌రెడినడ, రాజా వెంకటరెడ్డి, ప్రిన్సిపల్ అంబటి మహేందర్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలల పోటీ అభినందనీయం

**-పేరెంట్స్ టీచర్ సమావేశంలో ఏసీపీ సదానందం**


మాట్లాడుతున్న హుస్నాబాద్ ఏసీపీ సౌదారపు సదానందం

**హుస్నాబాద్ టౌన్, జనవరి 23, ప్రభాతవార్త:**
ప్రైవేటు కళాశాలలకు పోటీగా ప్రభుత్వ కళాశాలలు పోటీ పడడం అభినందనీయమైన విషయం అని హుస్నాబాద్ ఏసిపి సదానందం అన్నారు. శుక్రవారం ప్రభుత్వ బాలురకళాశాలలో ప్రిన్సిపల్ సిహెచ్.గంగాధర్ అధ్యక్షతన మెగా పేరెంటు టీచర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ సదానందం, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో డిజిటల్ విధానంలో బోధించుటకు ఏర్పాటుచేసిన ఇంటరాక్టివ్ పానెల్‌లను ప్రారంభించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎస్ఎస్ రాజు, సత్యనారాయణ, రాజిరెడ్డి, విద్యాసాగర్, రణధీర్‌కుమార్, అశోక్, ఎల్లయ్య, రజిని, వెంకట ముత్యం, సదాశివ్, చంద్రమోహన్, వాల్య, వెంకటేష్, మమత, వాసవి పాల్గొన్నారు.

## మహిళల ఆత్మగౌరవాన్ని పెంచేలా ప్రభుత్వ కృషి

**-మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు**

**రామాయంపేట, జనవరి 23, ప్రభాతవార్త :**
మహిళల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, మహాళల ఆత్మగౌరవాన్ని పెంచేలా ప్రభుత్వం కృషి చేస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. శుక్రవారం నాడు రామాయంపేట మండల కేంద్రంలో తహసిల్దార్ రజనీకుమారి ఆధ్వర్యంలో రైతువేదికలో ఏర్పాటుచేసిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసి, మండల పరిధిలోని 40 మంది లబ్ధిదారులకు (33 కళ్యాణ లక్ష్మి ,7 షాదీ ముబారక్) రూ. 40,04,640 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ గౌస్, కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ కార్యదర్శి సుప్రభాత రావు, గజవాడ నాగరాజు, పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతల స్వామి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మానెగల్ల రామకృష్ణయ్య, సర్పంచులు, అధికా రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## చౌటకూరు జడ్పీహెచ్ఎస్‌లో సమావేశం



చౌటకూరు జడ్పీహెచ్ఎస్‌లో సమావేశం దృశ్యం

**చౌటకూరు, జనవరి 23, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన చౌటకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థుల పురోగతికి సంబంధించి సూచనలు, కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. కాగ్నటివ్ స్కిల్స్ శిక్షకులు వల్లూరి వెంకటేశ్వర్లు, చెరుకుపల్లి అనుషలు విద్యార్థులకు అవగాహన కల్పించారు. 10విద్యార్థులకు ఉన్నతచదువులపై అవగాహన కల్పించారు. ఇంచార్జి శైలజ, రరాములు పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లేశం, మాణిక్యం, రాములు, వీరేశం, స్వప్న, శ్రీదేవి, సునీత, వాణిశ్రీ, నాగశ్రీ, వేని, మాజీద్, ప్రభు, నవీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## దళిత సర్పంచ్‌కు అవమానం తగదు

**-వ్యవసాయ అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**ఝరాసంగం, జనవరి 23, ప్రభాతవార్త:**
రైతులకు 50 శాతం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు పంపిణి కార్యక్రమాన్ని మండల కేంద్రమైన ఝరాసంగంలోని రైతు వేదికలో నిర్వహించగా గ్రామ సర్పంచ్ వినోద బాలరాజ్‌ను దళితుడైనందుకే ఉద్దేశపూర్వకంగా వ్యవసాయ అధికారులు ఆహ్వానించకుండా అవమానం చేశారని వార్డు సభ్యులు నవీన్ ఆందోళన వ్యక్తం చేశారు. దళిత సర్పంచ్‌ను అవమానపర్చిన మండల వ్యవసాయ అధికారి వెంకటేశంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారిపై చర్యలు తీసుకోకుంటే దళిత నాయకులు నిరసన వ్యక్తం చేస్తూ ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. సర్పంచ్‌ను అవమానించడాన్ని జిల్లా కలెక్టర్, మానవ హక్కుల సంఘం దృష్టికి తీసుకుపోతామని బేడ బుడగజంగం రాష్ట్ర నాయకులు గపాల్, వార్డు సభ్యులు సంగమేష్, నవీన్, దత్తు, రవి, పింటూ, వంశీ, సంగమేష్‌లు హెచ్చరించారు.

## ఉపాధి హామీని తొలగించడానికి బిజెపి కుట్ర చేస్తుంది

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు అంక్షారెడ్డి**

**కొండపాక, జనవరి 23, ప్రభాతవార్త**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తు మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో మహాత్మా గాంది పేరును తొలగిస్తు తీసుకొస్తున్న జిఒను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నమని కాంగ్రెస్ పార్టీ ఎఐసిసి కార్యదర్శి సచిన్, జిల్లా అధ్యక్షురాలు తూంకుంటా అంక్షారెడ్డితో కలిసి మాట్లాడుతు అన్నారు. కొండపాక మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లిలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వాసరి లింగరావు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంటా నర్సారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, చైర్మన్ పర్శరాములు, నాయకులు సుదర్శన్, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ కొయ్యడ వెంకటేశం, సర్పంచ్ గంగాధర్, మంచాల కనకరాములు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఓటరు దినోత్సవం

**గజ్వేల్, జనవరి 23 (ప్రభాతవార్త):**
గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాన్ని పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగాల ఆధ్వర్యంలో అధ్యాపకులు డాక్టర్ డి.సుజాత, డాక్టర్ బి.మురళీధర్ నిర్వహించగా కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ ఎం.ఎం.లక్ష్మి, శ్రీలత, డాక్టర్ సౌజన్య, డాక్టర్ సరోజ, కళాశాల స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ శోభరాణి, డాక్టర్ జయరాజ్, డాక్టర్ ఏ.బాలచంద్రం, డాక్టర్ ఆర్.సునీత, సరోజన, డాక్టర్ ఏ.వేణు, వీరయ్య రమణారెడ్డి, అన్వర్, డాక్టర్ పి.జ్యోతి, స్వర్ణ శ్యామ్ రమేష్, శ్రీధర్, సిరాజ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత నియమాలపై అవగాహన

**సిద్దిపేట అర్బన్, జనవరి 23, ప్రభాతవార్త:**
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు 2026 పురస్కరించుకొని శుక్రవారం సిద్దిపేట జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో జిల్లా రవాణాశాఖ ఇన్‌చార్జి అధికారి వి.లక్ష్మణ్ సూచన మేరకు ఎంవిఐ శంకర్ నారాయణ ఆధ్వర్యంలో, తెలంగాణ సాంస్కృతిక శాఖ సారధి రాజేష్, రవి నేతృత్వంలోని కళాబృందాలు రహదారి భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంవిఐ శ్రీకాంత్‌రెడ్డి, రవాణాశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలకు చేరాలి

**-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**
**-భవిష్యత్తుకు బంగారుబాట వేసుకోవాలి**
**-టిజిఐఐసి చైర్‌పర్సన్ నిర్మలాజయప్రకాశ్‌రెడ్డి**


శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ పి.ప్రావీణ్య, టిజిఐఐసి చైర్‌పర్సన్ నిర్మలాజయప్రకాశ్‌రెడ్డి

ప్రభుత్వ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ ప్రధానలక్ష్యమని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన మౌలికవసతులు కల్పించాలనే ఉద్దేశంతో రూ.22లక్షల వ్యయంతో నిర్మించిన మూడు అదనపు తరగతిగదులను కలెక్టర్ ప్రావీణ్య, టిజిఐఐసి చైర్‌పర్సన్ నిర్మలజయప్రకాశ్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అదేవిధంగా రూ.24లక్షలతో నిర్మించనున్న డైనింగ్‌హాల్‌కు శంకుస్థాపన చేశారు. పాఠశాల భవనానికి రూ.14.5లక్షల వ్యయంతో ప్రత్యేక మరమ్మతులు చేసినట్లు ఈసందర్భంగా తెలిపారు. డైనింగ్‌హాల్ నిర్మాణాన్ని ఒకటి, రెండు నెలలలోపు పూర్తిచేసి అందించాలని పంచాయతీ రాజ్ డిఈ దీపక్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈసందర్భంగా టిజిఐఐసి చైర్‌పర్సన్ నిర్మలా జయప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల కోసం ముఖ్యమంత్రి ఏది అడిగినా కాదనకుండా అవసరమైన అన్నిసదుపాయాలు కల్పిస్తున్నారని తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల సైన్స్‌ల్యాబ్‌కు అవసరమైన పరికరాలకొనుగోలుకు నిధులు మంజూరు చేయాలని పాఠశాల ప్రిన్సిపల్ ధనరాజ్ కోరారు. వాసవి మా ఇల్లు ఎన్జీవో ఆర్గనైజేషన్ తరపున అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయసంస్థ మాజీచైర్మన్ అనంతతోపాజీకిషన్ సైన్స్‌ల్యాబ్‌కు అవసరమైన పరికరాల కొనుగోలుకు కావాల్సిన మొత్తం నిధులను అందజేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్ర నాయక్, ఆర్‌సిఓ రాజేశం, ప్రిన్సిపల్ ధనరాజ్, పంచాయతీ రాజ్ డిఈ దీపక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బేటీ బచావో-బేటీపడావో ఎంపవర్‌మెంట్‌కిట్లపంపిణీ...**
జాతీయ బాలికాదినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ, జిల్లా మహిళా సాధికారితాకేంద్రం ఆధ్వర్యంలో బేటీబచావో-బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా స్వధార్ హోమ్/శక్తిసదన్‌లో ఆశ్రయం పొందుతున్న మహిళలు, యువతులకు 20వస్తువులతోకూడిన ఎంపవర్‌మెంట్ కిట్లను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి కె.లలితకుమారి, జిల్లా సమన్వయకర్త పల్లవి, డిసిపి ఓ.రత్నం, సఖి సిఎ కల్పన, శక్తిసదన్ ఇన్‌చార్జి సుజాత, అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**ఓటరు నమోదు తప్పనిసరి...**
జాతీయ ఓటర్ల దినోత్సవం-2026 సందర్భంగా చైతన్యవంతమైన ప్రజాస్వామ్యంకోసం ఓటు-అప్రమత్తత, పరిశీలన, నిజాయితీగల ఓటరు అనే నినాదంతో శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటర్లప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓటుహక్కు ప్రాముఖ్యతను తెలియజేస్తూ జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బందితో కలెక్టర్ పి.ప్రావీణ్య ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేడారం వెళ్లే భక్తులకు ఆర్టీసి శుభవార్త

రామచంద్రాపురం, జనవరి 23, ప్రభాతవార్త: పటాన్‌చెరు, బిహెచ్ఈఎల్, మియాపూర్, కూకట్‌పల్లి ప్రాంతాల నుంచి మేడారం సమ్మక్క సారక్క జాతర మహోత్సవాల్లో పాల్గొనేందుకు వెళ్లే భక్తులకు బిహెచ్ఈఎల్ ఆర్టీసి డిపో వారు శుభవార్త ప్రకటించారు. ఈ నెల 26వ తారీఖు నుంచి 31వ తేదీ వరకు రాత్రి 8గంటలకు బిహెచ్ఈఎల్ డిపో నుంచి మేడారంకు సూపర్ లగ్జరరీ స్పెషల్ బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ సుధ పేర్కొన్నారు. అడ్వాన్‌గా టికెట్లు బుక్ చేసుకునే వారు 9652473037లో సంప్రదించాలని డిపో మేనేజర్ సధ భక్తులకు సూచించారు.

## ఆచార్యలో అంబరాన్నంటిన వేడుకలు



ఆచార్య డిగ్రీ కళాశాలలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

జహీరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు రకాల పోటీలు (వంటల, ముగ్గుల, మెహెంది, వ్యాసరచన, దేశభక్తి గీతాల పోటీలు) అంబరానంటాయి. విద్యార్థులు ఏర్పాటు చేసిన వంటల పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ రాజ్‌కుమార్ శృతి దంపతులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు పాత వంటకాలను వంటి ప్రదర్శించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల హరికుమార్, డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నందుగౌడ్, దత్తు, దీపక, ప్రోగ్రామ్ ఇంచార్జి నవీన, నికిత, కీర్తి, శ్రావణి, సల్మా, రమేష్, నర్సింలు, జగదేవి, ఇర్షాద్, లావణ్యలు పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం రోజున బహుమతులు అందచేస్తామన్నారు.

## మనూర్ కళాశాలలో ఆత్మీయ సమ్మేళనం



కళాశాలలో పోషకుల, అధ్యాపకుల ఆత్మీయ సమ్మేళనం దృశ్యం

మనూర్, జనవరి 23, ప్రభాతవార్త: మండల కేంద్రమైన మనూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం అధ్యాపకుల, పోషకుల ఆత్మయ సమ్మేళనం నిర్వహించారు. అధ్యాపకులు పోషకులకు, పోషకులు అధ్యాపకులకు విద్యా ప్రమాణాల మెరుగుకు, విద్యార్థుల క్రమ శిక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేసుకున్నారు. గతంలో మంచి మార్కులు సాధించి బిటెక్‌లో విద్యను అందుకుంటున్న పాఠశాల పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులను అధ్యాకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ యస్ లక్ష్మి ప్రసన్న, గ్రామ సర్పంచ్ గంపలి రమ్య సిద్దారెడ్డి, అధ్యాపకుఉలు పాల్గొన్నారు.

## బిహెచ్ఈఎల్ కళాశాలలో మెగా పేరెంట్స్ సమావేశం



పోషకుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రినిసపాల్ రవీందర్

రామచంద్రాపురం, జనవరి 23, ప్రభాతవార్త: మండల పరిధిలోని బిహెచ్ఈఎల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ ఆధ్యక్షతన నిర్వహించిన మెగా పేరెంట్స్ సమావేనికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ వెంకటేష్, విశిష్ట అతిథిగా అమ్మ ఆదర్శ కళాశాల చైర్మన్ వై.స్వప్నలు హాజరయ్యారు. కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు గీతా మాధురి, ఈశకుమారి, సనాబేగం, ప్రశాంత్‌ల తల్లిదండ్రులను ప్రిన్సిపాల్, సిబ్బంది ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎం.నర్సింహులు, రమ్య, మక్సూద్, సతీష్, ముత్యాలు, సుదేక్ష, యునుస్, ప్రభాకర్, చెన్నయ్య, కజిని పాల్గొన్నారు.

## ఆలయ పరిసరాల్లో సిసి రోడ్ల నిర్మాణం



సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న కార్పొరేటర్ పుష్ప

రామచంద్రాపురం, జనవరి 23, ప్రభాతవార్త: రామచంద్రాపురంలోని మందుములలో ఉన్న శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి ఆలయ పరిసరాల్లో 15లక్షల రూపాయలతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణానికి శుక్రవారం కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటి సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆలయానికి దర్శనానికి వచ్చే భక్తులకు కలుగుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు సిసి రోడ్డును నిర్మిస్తున్నామని కార్పొరేటర్ పుష్పనగేష్ వివరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు తొంట నర్సింహా, కురుమ సంఘం నాయకులు, కుల పెద్దలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మంచిఫలితాలకు తల్లిదండ్రుల, ఆధ్యాపకుల పర్యవేక్షణ అవసరం

-ఇన్‌చార్జి ప్రిన్సిపల్ యాదగిరి

కోహెడ, జనవరి 23, ప్రభాతవార్త : రాబోయే పరీక్షలలో విద్యార్థులు మంచిఫలితాలు సాధించాలంటే తల్లిదండ్రులు, ఆధ్యాపకుల పర్యవేక్షణ ఎంతో అవసరమని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ కోతి యాదగిరి అన్నారు. ఇంటర్ విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు జూనియర్ కళాశాలలో శనివారం మెగా పేరెంట్ టీచర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరిలో జరిగే పరీక్షల్లో విద్యార్థులు అత్యుత్తమఫలితాలకు అందరూ కృషిచేయాలన్నారు. విద్యార్థులు ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేలా పరీక్షలభయం లేకుండా మంచిగా చదివించాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రుల సూచనలు తీసుకున్నారు. కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిలర్ రాజమౌళి, ఆధ్యాపకులు రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, వెంకటరెడ్డి, రజిత, నీరజ, నరేష్, ఆశోక్, సీతారామయ్య, సుజాత, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 76 మీటర్ల జాతీయ పతాక ప్రదర్శన

### ర్యాలీ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



జాతీయ పతాక ప్రదర్శన చేస్తున్న దృశ్యం

పటాన్‌చెరు, జనవరి 23, ప్రభాతవార్త: స్వాతంత్ర సమరయోధుడు, యువతకు స్ఫూర్తి ప్రదాత సుభాష్‌చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని యువజన వికాససమితి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలాం డిగ్రీకళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన 76మీటర్ల జాతీయపతాక ప్రదర్శన, ర్యాలీ కార్యక్రమాన్ని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించి, సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆంగ్లేయుల పాలననుండి దేశాన్ని విముక్తిచేసిన మహోన్నత నాయకులలో సుభాష్ చంద్రబోస్ ఒకరని, ఆయనజీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ మాజీచైర్మన్ విజయ్‌కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, యువజనవికాససమితి అధ్యక్షులు విజయ్, ప్రధాన కార్యదర్శి విజయ్‌గౌడ్, మార్కెట్‌కమిటీ మాజీ డైరెక్టర్ అశోక్, పృథ్వీరాజ్, శ్రీధర్‌చారి, రుద్రారం శంకర్, అధ్యాపకులు విద్యార్థినీవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### చెత్త సమస్యకు శాశ్వతపరిష్కారం ఐదు ఎకరాలలో డంపింగ్ యార్డ్ ఎమ్మెల్యే జిఎంఆర్

శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్‌పూర్, పటాన్‌చెరు బల్దియా సర్కిళ్లపరిధిలో చెత్త సమస్యకు శాశ్వతపరిష్కారం దిశగా చర్యలు చేపడుతున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో అమీన్‌పూర్, పటాన్‌చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్లతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా రెండుసర్కిళ్లపరిధిలో చెత్తడంపింగ్ సమస్య జటిలంగా మారుతోందని వారు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ బల్దియా పరిధిలో ఇటీవల నూతనంగా ఏర్పడిన ఐదు డివిజన్లతోపాటు మిగిలిన నాలుగు డివిజన్లపరిధిలో సేకరించిన చెత్తను డంపింగ్ చేసేందుకు ఐదు ఎకరాలు కేటాయించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామని తెలిపారు. భూమి కేటాయించేవరకు, ఇప్పటివరకు చెత్త డంపింగ్ నిర్వహించిన రాంకీసంస్థ ద్వారానే కార్యకలాపాలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్‌ను కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

### 27,28 తేదీలలో అమీన్‌పూర్, పటాన్‌చెరు సర్కిల్ పరిధిలో రూ.9కోట్ల అభివృద్ధిపనులకు శంకుస్థాపన

పటాన్‌చెరు, అమీన్‌పూర్ జిహెచ్ఎంసి సర్కిళ్ల పరిధిలోగల డివిజన్లలో మంజూరైన అభివృద్ధి పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అమీన్‌పూర్ సర్కిల్, పటాన్‌చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్లు, ఇంజనీరింగ్‌విభాగం అధికారులతో ఎమ్మెల్యే సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు సర్కిళ్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల వివరాలను ఎమ్మెల్యే జిఎంఆర్‌కు అధికారులు అందించారు. ఇటీవల బల్దియా పరిధిలో నూతనంగా ఏర్పడిన బొల్లారం, అమీన్‌పూర్, తెల్లాపూర్, ముత్తంగి, జెపికాలనీ, బీరంగూడ డివిజన్లపరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలకు రూపకల్పన చేయాలని సూచించారు. ప్రధానంగా సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల నిర్మాణ పనులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. నాణ్యత విషయంలో రాజీపడితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఈనెల 27న భారతినగర్, రామచంద్రాపురం, 28న పటాన్‌చెరు డివిజన్ల పరిధిలో 9కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. సమావేశంలో పటాన్‌చెరు డిప్యూటీ కమిషనర్ సురేష్, అమీన్‌పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్‌కుమార్, ఈఈ సురేష్, డీఈ వెంకటరమణ, ఏఈలు సునీల్, శివ, దివ్యతేజ, లావణ్య, తేజశ్రీ పాల్గొన్నారు.

### విద్యుత్‌వాహనం చార్జింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

పర్యావరణ పరిరక్షణ, ఇంధన పొదుపు అంశాలలో విద్యుత్ వాహనాలు గణనీయమైన ప్రగతి సాధిస్తున్నాయని, భవిష్యత్తు విద్యుత్ వాహనాలదేనని ఎమ్మెల్యే అన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జిఎంఆర్ ఫిల్లింగ్‌స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జిఎంఆర్ థండర్ ఈవి చార్జింగ్ స్టేషన్‌ను శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో థండర్ ప్లస్ సంస్థ సిఈఓ రాజు, జనరల్ మేనేజర్ సతీష్, రాకేష్, భద్రాల భాస్కర్‌రెడ్డి, శ్రీనాథ్, కౌశిక్, శ్రేయ పాల్గొన్నారు.

## ఉపాధిహామీ చట్టాన్ని రద్దుచేయాలని కేంద్రం కుటిల ప్రయత్నం



ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

చిన్నకోడూరు, జనవరి 23, ప్రభాతవార్త: కేంద్రప్రభుత్వం కుట్రపూరితంగా జాతీయ ఉపాధిహామీ పథకాన్ని రద్దుచేసి మహాత్మాగాంధీ పేరును తొలగించిన విషయాలపై ఉద్యమ కార్యాచరణలో భాగంగా శుక్రవారం చిన్నకోడూరు మండలకేంద్రంలో డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజుయాదవ్ ఆధ్వర్యంలో ఉపాధిహామీ కార్మికులతో విధానసభ స్థాయి ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఎఐసిసి సెక్రటరీ సచిన్‌సహత, జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు తూంకుంట అంక్షరెడ్డిలు మాట్లాడుతూ కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి కార్మిక, ప్రజా వ్యతిరేకవిధానాలను అవలంబిస్తుందన్నారు. కార్యక్రమంలో డిసిసి ఓబిసిసెల్ చైర్మన్, జిల్లా రవాణాశాఖ మెంబర్ డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ, డిసిసి ప్రధానకార్యదర్శి మీసం నాగరాజు యాదవ్, పార్టీనాయకులు అరకల శ్రీకాంత్, బంక చిరంజీవి, గుండు వెంకట్, మంద పాండు, అంకర్ మధు, బత్తి ని గణేష్‌గౌడ్, పల్లె రాజు, బబ్బురు యేసు, నవీన్, గంట శ్రీనివాస్, కర్ణాకర్, సంతోష్, శంకర్, దాసరి ఎల్లయ్య, యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు తమవంతు సహకారాన్ని అందించాలి

-ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శశికళ

ములుగు, జనవరి 23, ప్రభాతవార్త: విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి తల్లిదండ్రులు తమవంతు సహకారాన్ని అందించాలని ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శశికళ అన్నారు. శుక్రవారం కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో అధ్యాపకుల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఈ కళాశాలలో విద్యనభ్యసించి ఉన్నత స్థితిలో ఉన్న పూర్వ విద్యార్థులను సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతోపాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నివర్గాల సంక్షేమమే సిఎం ధ్యేయం

-నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి



పార్టీలో చేరుతున్న వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

తొగుట, జనవరి 23, ప్రభాతవార్త: రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలన సాగిస్తున్నారని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన మాజీ మార్కెట్‌కమిటీ డైరెక్టర్, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు బండారు రమేష్‌గౌడ్ శనివారం ఆపార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా పార్టీలోచేరిన రమేష్‌గౌడ్‌కు చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే ఎమ్మార్పీఎస్ నాయకులు ఎరోళ్ల అర్జున్, మిద్దె స్వామి, వడ్డె నర్సింలు, సిరిసిల్ల రవీందర్, మన్నె స్వామి, వడ్డె మురళి, మల్లేశం, రాజు, శ్రీకాంత్, భాస్కర్ తదితరులు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ విజయ్‌రెడ్డి(అమర్), మండలపార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, ఎఎంసి వైస్‌చైర్మన్ కొంగరి నర్సింలు, ఆత్మకమిటీ, ఎఎంసి డైరెక్టర్లు, సర్పంచులు, నాయకులు రమేష్, రవీందర్, సంతోష్, ప్రవీణ్, రాములు, సయ్యద్ అన్సర్, సత్తయ్య, రాజు, పోచయ్య, భారత్‌తేజ, వెంకటేశం, ఆంజనేయులు, కృష్ణ, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై ఓటర్లతో ప్రతిజ్ఞ

అక్కన్నపేట, జనవరి 23, ప్రభాతవార్త: అక్కన్నపేట మండలం నందారం గ్రామంలో శుక్రవారం ఓటు హక్కుపై ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమం బూత్‌స్థాయి అధికారి రమ ఆధ్వర్యంలో నిర్వహించగా ఓటర్లు దేశ ప్రజాస్వామ్యంపై విశ్వాసం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచి సుగుర్తి శ్రీలత, ఉపసర్పంచి లింగాల కనుకయ్య, ప్రధానోపాధ్యాయులు సాగర్, ఉపాధ్యాయులు సర్దార్, మాజీ ఎంపిటిసి కనుకు నాయక్, గ్రామస్థులు లింగాల ప్రవీణ్, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశావర్కర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# కోట్లతో చేసిన అభివృద్ధి మూన్నాళ్ల ముచ్చటేనా...

-దమ్ముచక్రాల తాకిడికి రోడ్లు ఛిద్రమవుతున్న వైనం
-పత్తాలేని అర్అండ్‌బి అధికార గణం
-పట్టించుకోని ఆయా శాఖల అధికారులు



ప్రధాన రోడ్లపై దమ్ము చక్రాల వాహనాలు తిప్పుతున్న దృశ్యం (ఇన్‌సెట్లో దెబ్బతిన్న రోడ్ల పరిస్థితి)

టేక్మాల్, జనవరి 23, ప్రభాతవార్త: దమ్ము చక్రాల తాకిడికి కోట్లు ఖర్చుచేసి అభివృద్ధి పరిచిన రోడ్లు ఛిద్రమవుతున్నాయి. వేసిన రహదారులు మూన్నాళ్లముచ్చటగా మారుతున్నాయి. కేవలం రైతులకు అవగాహన లేక రోజూ పొలాలకు దమ్ముచక్రాలు తగిలించుకొని ట్రాక్టర్‌పై వెళ్తుండడంతో రోడ్లు ధ్వంసమవుతున్నాయి. ఆర్అండ్‌బి అధికారులు, ఆయాశాఖల అధికారులు అటు రైతులకు అవగాహన కల్పించడంతో పాటు పూర్తిస్థాయిలో చర్యలుచేపట్టకపోతే రోడ్లు గోతులమయంగా మారుతాయి. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన తండాలకు రోడ్లు వేసేందుకు అనుకున్నదే తడవుగా నిధులు మంజూరుచేయడంతో పనులు వేగవంతంచేశారు. తండాల బిటి రోడ్ల నిర్మాణానికి ఎస్టీఎస్ డిఎస్ నిధులు మంజూరయ్యాయి. ఈ పనులకు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖమంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేకచొరవ చూపి నిధులను మంజూరుచేసి పనులకు శంకుస్థాపన చేశారు. రూ,2.50కోట్లతో లక్ష్మన్‌తండా, వాసురాం, బాధ్యతండాల నుండి చంద్రుతండా మీదుగా అచ్చన్నపల్లి వరకు బిబిరోడ్డు నిర్మింపజేశారు. టేక్మాల్‌మండల పరిధిలోని హసన్ మహ్మద్‌పల్లితండా నుంచి కడీలబాయితండా వరకు ఉన్న ఎల్లంపల్లి మెరుగోనికుంటతండా మార్గంలో రోడ్లు ఉన్నాయి. ఎల్లంపల్లి నుంచి మెరుగోనికుంట తండా రోడ్డుకు రూ.1.6కోట్ల నిధులు మంజూరు కాగా పనులు పూర్తిచేశారు. కడీలబాయితండా నుంచి హసన్‌మహ్మద్‌పల్లి వరకు వరకు బిటి రోడ్డు నిర్మించారు. సాలోజిపల్లి నుంచి కాద్లూర్‌తండాకు మట్టిరోడ్డును తారురోడ్డుగా నిర్మించేందుకు రూ.2 కోట్లు మంజూరయ్యాయి. బిటిరోడ్డువేసిన మూన్నాళ్లకే దమ్ముచక్రాలు తిప్పడంలో రోడ్లు ధ్వంసమవుతున్నాయి. గ్రామాలలో రైతులు మాగాణి సాగు చేస్తుంటారు. వరిపంట వేయాలంటే ముందుగా పొలాన్నితడిపి దమ్ముచక్రాలతో దున్నాల్సి ఉంటుంది. ఇందుకు ట్రాక్టర్లకు ఇనుప చక్రాలను అమర్చి రోజూ రైతులు తారు, సిమెంట్ రోడ్ల మీదుగా పొలాలకు వెళ్తుంటారు. మారుమూల గ్రామాల్లో కాకుండా మెదక్, టేక్మాల్, బొడ్మట్‌పల్లి, మెదక్, ధనూర, కోరంపల్లి, నర్సింగ్, పెద్దశంరంపేట ప్రధాన రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతుండడంతో రోడ్లపై గీతలు పడడంతోపాటు గుంతలు ఏర్పడి ధ్వంసమవుతున్నాయి. ప్రధానంగా రైతులు ఇనుపచక్రాలకు రబ్బరుతొడుగులు అమర్చి నడిపితే రోడ్లు దెబ్బతినే అవకాశం ఉండదు. అవగాహనలేక రైతులు ట్రాక్టర్లు నడపడంతో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్మిస్తున్న రోడ్లు మూన్నాళ్లకే ధ్వంసమవుతున్నాయి. దీంతో ప్రయాణికులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసిన ఏడాదికే రోడ్డు మరమ్మతులకు గురవుతోంది. ట్రాక్టర్ల తాకిడికి రోడ్లు అధ్వాన్నంగా మారాయని ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బి అధికారులు దమ్ముచక్రాలకు రబ్బరుతొడుగులు వేసుకునేలా చర్యలుచేపట్టాలని కోరుతున్నారు. లేకుంటే ప్రజాధనం వృథాకాక తప్పదు.

## మరోరెండు గిన్నిస్ వరల్డ్‌రికార్డులు సాధించిన శివాలి



అవార్డు పొందుకున్న గీతం యూనివర్సిటీ విద్యార్థులు

పటాన్‌చెరు, జనవరి 23, ప్రభాతవార్త: హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిని శివాలి జోహ్రి శ్రీవాస్తవ (స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, 20162020 బ్యాచ్ (సిఎస్ఈ), ఆమె తల్లిదండ్రులు కవితా జోహ్రి శ్రీవాస్తవ, అనిల్ శ్రీవాస్తవలతోకలిసి ప్రపంచంలోనే అతిపెద్ద ఓరిగామి ప్రదర్శన (4,700 కుందేళ్ళు, 3,500 తాబేళ్లు) చేసి మరో రెండు సరికొత్త గిన్నిస్ వరల్డ్ రికార్డులను సాధించారు. ఈ తాజా విజయంతో, శివాలి మొత్తం 23 గిన్నిస్ వరల్డ్ రికార్డులకు చేరుకుని, మనదేశంలో అత్యధిక సంఖ్యలో గిన్నిస్ రికార్డులు కలిగి ఉన్న వ్యక్తిగా నిలిచారు. గతంలో శివాలి 21 గిన్నిస్ రికార్డులు సాధించిన విషయం విదితమే. గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డిఎస్‌రావు, రెసిడెంట్ డైరెక్టర్ డివివిఎస్ఆర్‌వర్మ, ఆతిథ్యవిభాగం క్యాంపస్ లైఫ్‌డైరెక్టర్ అంబికాఫిలిప్, గణితశాస్త్ర ఆచార్యుడు డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు శివాలి అసాధారణ విజయాలను ప్రశంసించి, అభినందనలు తెలియజేశారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలి

-జిల్లా వ్యవసాయ అధికారిణి స్వరూపారాణి



రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారిణి స్వరూపారాణి

తొగుట, జనవరి 23, ప్రభాతవార్త: రైతులు ప్రభుత్వపథకాలు పొందడానికి వీలుగా తమభూమి వివరాలను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్‌చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిణి స్వరూపారాణి అన్నారు. మండలపరిధిలోని ఎల్లారెడ్డిపేట, గోవర్ధనగిరి గ్రామాలలో జిల్లా వ్యవసాయ అధికారిణి శుక్రవారం ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మోహన్, ఎఈవోలు దేవేందర్, నాగార్జున, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రహరీగోడ పనులకు భూమిపూజ



పాఠశాల ప్రహరీగోడకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

రాయపోల్ జనవరి, 23, ప్రభాతవార్త: రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామపంచాయితీ పరిధిలోని క్రిష్ణసాగర్‌లో ప్రాథమిక పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికి మండల అధికారులతో కలిసి గ్రామసర్పంచి ఎక్కల శ్యామలమల్లేశం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థుల భద్రత దృష్ట్యా సుమారు రూ.8లక్షల వ్యయంతో ప్రహరీగోడ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో అనవసర ప్రవేశాలు నివారించి, విద్యార్థులు సురక్షిత వాతవారణంలో చదువుకునేలా ఈగోడ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాస్, ఎంఈఓ రాజగోపాల్‌రెడ్డి, పంచాయతీరాజ్‌శాఖ ఎఈ రామ్‌కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి పరమేశ్వర్, ఉపసర్పంచి స్వామి, వార్డు మెంబర్లు నరేష్, కనకయ్య, స్వామి, నర్సింలు పాల్గొన్నారు.

## కార్మికుల పొట్ట కొట్టేందుకు బిజెపి కుట్ర

-ఎఐసిసి సెక్రటరీ సచిన్ సావత్



సమావేశంలో మాట్లాడుతున్న తూంకుంట నర్సారెడ్డి

గజ్వేల్, జనవరి 23, ప్రభాతవార్త: కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలతో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని పూర్తిగా రద్దుచేయాలనే కుట్రకు పాల్పడుతుందని ఎఐసిసి సెక్రటరీ సచిన్ సావత్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డిలు మండిపడ్డారు. శుక్రవారం గజ్వేల్‌మండలం దాచారంగ్రామంలో ఉపాధిహామీకూలీలు, వ్యవసాయకూలీలు, రైతులతో విధానసభస్థాయి సమావేశం నిర్వహించారు.

## శ్రీవేంకటేశ్వర ఆలయహుండీ లెక్కింపు



శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయహుండీ లెక్కిస్తున్న దృశ్యం

సిద్దిపేట అర్బన్, జనవరి 23, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని ప్రముఖ వైష్ణవ ఆలయమైన వేంకటేశ్వరాలయంలో శుక్రవారం దేవాదాయ, ధర్మాదాయశాఖ అధికారుల సమక్షంలో హుండీ లెక్కించారు. స్థానిక వేంకటేశ్వరాలయంలో దేవాదాయశాఖ ఇన్స్‌పెక్టర్ విజయలక్ష్మి, ఈవో మారుతి, ఆలయ వంశపార్య చైర్మన్ అమరేష్ విష్ణు సమక్షంలో హుండీ లెక్కించారు. ఆలయం ఆరునెలల హుండీని లెక్కించగా 22,44.276 రూపాయల నగదు ఆదాయం వచ్చింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రమాదేవి, పూజల బాలకృష్ణ, బాలరాజు, శ్రీమతి, వికాస తరంగణి సభ్యులు, ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.